
## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి సురేఖ



16లో.. మంత్రి కొండ సురేఖ




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 6, డిసెంబర్ 2024 16 పేజీలు


# ఇక ఆహార భద్రతా కమిటీలు



2 లో..

పాఠశాలల్లో ఏర్పాటుకు ఆదేశాలు

ఫుడ్ పాయిజన్ సంఘటనలతో కమిటీల ఏర్పాటుకు నిర్ణయం

ముగ్గురి సభ్యులతో కమిటీలు

పకడ్బందీగా అమలు చేస్తామంటున్న అధికారులు

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త: రాష్ట్రంలో పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే. ఫుడ్ పాయిజన్ తో ముక్కుపచ్చలారని విద్యార్థులు ఆసుపత్రుల లో చేరుతున్నారు. అనారోగ్యానికి గురవుతున్నారు. గురుకుల పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్ లలో సంఘటనలు చోటు చేసుకోవడంతో ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిచ్చాయి. గురుకులాల నిర్వహణలో ప్రభుత్వము విఫలమైందని ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేశారు.

2 లో..



## బంతిని పరుగులు పెట్టించిన కలెక్టర్...

ప్రజా పాలనప్రజా విజయోత్సవ వేడుకలలో బ్యాటు పట్టిన కలెక్టర్..

క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసమన్న యువ ఐఏఎస్ అధికారి...

ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకి క్రీడలే మార్గమన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. .

క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం..

ములుగు జిల్లా ప్రభాత వార్త: విధి నిర్వహణలో అనేక శాఖలను సమన్వయపరుస్తూ అనుక్షణం బిజీబిజీగా గడిపే అధికారి అతడు... జిల్లాలో సమస్త శాఖలను ప్రజలకు జవాబుదారీగా ఉంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రధముడు అతడు...నిత్యం పాలనలో తలమునకలై విరామమెరుగని ఆ అధికారి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల వేల క్రీడా మైదానంలో బ్యాట్ తో బంతిని నలు దిశల పరుగులు పెట్టించిన వైనం జిల్లా అధికార యంత్రాంగాన్ని, ప్రజా ప్రతినిధులను ఆశ్చర్యకితులను చేసిన ఆ యువ ఐఏఎస్ అధికారి ఆట తీరు శభాష్ అనిపించింది. ఆ యువ ఐఏఎస్ అధికారి ఎవరో కాదు...

## ఏజెన్సీలో ఉన్నత విద్యాభివృద్ధికి సహకరించండి..

2 లో..



తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యని కలిసిన... ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..

జూనియర్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని వినతిపత్రం అందజేత..

స్వచ్ఛందంగా పని చేస్తున్న వారిని గెస్ట్ లెక్చర్స్ గా కొనసాగించాలని వినతి..

అధ్యాపకులను త్వరలోనే నియమిస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య..

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త : స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్నా... మారుమూల ప్రాంతాల్లో కళాశాల విద్య అందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత విద్య కు మధ్యలోనే దూరమై తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోలేక ఆదిలోనే చతికలబడుతున్నారు. మన్యంలో విద్యార్థినీ విద్యార్థులు సరియైన మార్గ నిర్దేశం లేక ఉన్నత విద్యకు దూరమై చిన్నచిన్న కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వారి కష్టాల కన్నీటి కథలు ఈ ప్రాంతంలో గుడిసె గుడిసెకు అనేకం ఉన్నాయి.

# ఇక ఆహార భద్రతా కమిటీలు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వము ఆయా జిల్లాల కలెక్టర్లకు కఠినమైన ఆదేశాలను జారీ చేసింది. గురుకులాల తో పాటు అన్ని పాఠశాలలను తనిఖీ చేయాలని భోజనాలను పరిశీలించాలని, పరిశుభ్రత విషయంలో పరిస్థితిని సమీక్షించి నివేదికలను పంపాలని ఆదేశించింది. కమిటీలను కూడా ఏర్పాటు చేసింది. సదరు కమిటీలు గురుకుల పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ను సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. టిఆర్ఎస్ అధిష్టానం కూడా ఐదుగురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసి రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేయాలని లోపాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. పరిస్థితులు చేయి దాటి పోకుండా ఉండేందుకు ప్రభుత్వము మరో అడుగు ముందుకు వేసి పాఠశాలల్లో ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో జిల్లా స్థాయిలో విద్యాశాఖ అధికారులు కమిటీలను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పకడ్బందీగా కమిటీలను నియమించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి ఫుడ్ పాయి జన్ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వసతి గృహాలలో కూడా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. నాసిరకం భోజనానికి చెక్ పెట్టేందుకు విద్యాశాఖ కంకణం కట్టుకుంది. నాణ్యమైన ఆహారం అందించేందుకు ఉపాధ్యాయులతో ఆహార భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని అన్ని పాఠశాలల్లో ముగ్గురితో ఆహార భద్రత కమిటీలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ కమిటీల్లో ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్ గా, ఇద్దరూ సీనియర్ ఉపాధ్యాయులు సభ్యులుగా ఉంటారు. నిత్యం వీరు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే మధ్యాహ్నం భోజనం పై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ఎక్కడ కూడా ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే నిత్యావసర సరుకులను ప్రతిరోజు పరిశీలించాలి. కూరగాయలు కూడా నాణ్యతగా ఉండేలా చూడాలి. కమిటీ సభ్యులు చేయాల్సిన పనులను ఉన్నత అధికారులు జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు విద్యాశాఖ జిల్లా స్థాయి అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఏజెన్సీల సభ్యులు గృహాల వద్ద భోజనాలను తయారుచేసి పాఠశాలలకు తీసుకురావద్దు. పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసేలా కమిటీ సభ్యులు చూడాల్సి ఉంటుంది. ఈ విషయంలో కమిటీ సభ్యులు కఠినంగా వ్యవహరించక తప్పదు. పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీకి వంట గదులు లేవు. కొన్ని పాఠశాలల్లో వంట గదులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో భోజన నిర్వహణ కమిటీ సభ్యులు పాఠశాలల ఆవరణలోనే భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వంట తయారు చేసే ప్రదేశము శుభ్రంగా ఉండేలా కమిటీ సభ్యులు పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతి రోజు భోజనము తయారు చేసే సమయంలో ఫోటోలు తీసి ఉన్నత అధికారులకు పంపాలి. విద్యాశాఖ యాప్ లోనూ అప్లోడ్ చేయాలి. అంతేకాకుండా కమిటీ సభ్యులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి. రుచిగా ఉందా లేదా తెలపాలి. రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం తయారు చేయగానే ముందుగా కమిటీ సభ్యులు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏమాత్రం ఫుడ్ పాయిజన్ అయినా కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అందుకే కమిటీ సభ్యులు ముందుగా భోజనం తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించేలా చూడాలి. నాణ్యమైన ఆహారము అందించకపోయినా కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంది.

## బంతిని పరుగులు పెట్టించిన కలెక్టర్...





మొదటిపేజీ తరువాయి

ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ, అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువుగా తీసుకెళుతున్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి 8 వ తేది వరకు క్రీడలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో గురువారం రోజు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి క్రికెట్ టాస్ వేసి, క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించినారు. జిల్లా కలెక్టర్ క్రీడాకారులతో కలసి క్రికెట్ ఆడి అలరించారు.

### ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని కలిగి ఉంటారని, ఆ ప్రతిభ సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియాడారు. సీఎం కప్ పోటీలు గ్రామపంచాయితీల పరిధిలో ఈనెల 7, 8 వ తేదిలలో జరుగుతాయని, మండల పరిధిలో 10 నుండి12 వరకు జరుగుతాయని, జిల్లా పరిధిలో 16 నుండి 21 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్ లైన్ రెజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ మోడల్ స్కూల్ బండార్ పల్లిలో కబడ్డీ ఆటలలో గెలుపొందిన వారికి, ఏటూరునాగారంలో హ్యాండ్ బాల్ క్రీడలలో గెలుపొందిన వారికి, తంగేడు మైదానంలో క్రికెట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.







# ఏజెన్సీలో ఉన్నత విద్యాభివృద్ధికి సహకరించండి...

మొదటిపేజీ తరువాయి

ఆదివాసీల విద్యాభివృద్ధికి ఐటీడీఏ కట్టుబడి ఉందని అధికారులు చెబుతున్నా అది ఎక్కడ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన సందర్భాలు లేవు. ఉన్నత విద్యకు దూరమై మద్యం తాగడం, గంజాయి సేవించడం వంటి చెడు సావాసలతో, సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో చిక్కి యువత భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. తెలంగాణ సాధన కొరకు మలిదశ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో స్వరాష్ట్రం సాధించుకున్నా... తొలి 10 ఏళ్ల పాలనలో మన్యం ప్రాంతంలో ఉన్నత విద్యాభివృద్ధి కొరకు అడుగులు పడలేదు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ లో ఉన్నత విద్యాభివృద్ధి కొరకు అడుగులు వేస్తోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేసి స్థానిక విద్యార్థిని విద్యార్థులకు మేలు కలుగుతుంది ఆశ తల్లిదండ్రుల్లో వ్యక్తం అవుతోంది. భవిష్యత్ ఉన్నత విద్యకు భరోసా కల్పించింది. ములుగు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన కృష్ణ ఆదిత్య ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉండటం ఏజెన్సీ లో ఉన్నత విద్యాభివృద్ధి మరింత కలిసివచ్చే అంశంగా కనిపిస్తోంది. ములుగు జిల్లాలో కలెక్టర్ గా పని చేసిన కృష్ణ ఆదిత్య మారుమూల ప్రాంతాల్లో విద్యా సమస్యల పరిష్కారంపై మంచి పట్టు ఉంది. ఆయన కలెక్టర్ గా ములుగు జిల్లాలు చేసిన కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు పొంది, వారి హృదయాల్లో చెరగని ముద్రవేశారు. ములుగు జిల్లా కలెక్టర్ గా రాక ముందు ఉట్నూర్ ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారిగా పని చేసిన అనుభవం ఉంది. అంతే కాకుండా ములుగు కలెక్టర్ గా పని చేసే క్రమంలో నే ఏటూరునాగారం ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారిగా కొన్ని నెలలు అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఈ క్రమంలో ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స. నరసింహమూర్తి జూనియర్ కళాశాలలో అధ్యాపకులు లేక విద్యార్థుల అవస్థ పడుతున్న విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ని కలిసి సమస్య పూర్వపరాలు వివరించారు. వెంకటాపురం మండలంలోని నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బోధనా అధ్యాపకులు లేక మారుమూల ఏజెన్సీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న విషయాన్ని వారికి తెలిపారు. బోధనాధ్యాపకులను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ని హైదరాబాదు లోని తన కార్యాలయం లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి మాట్లాడుతూ... మన దేశానికీ స్వాతంత్రం వచ్చిన సుమారు 75 ఏళ్ల తర్వాత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కానీ కళాశాలలో చదువుతున్న వందమంది విద్యార్థులకు బోధించే వారు లేక నష్ట పోతున్నట్లు ఆయన కృష్ణ ఆదిత్యకు వివరించినట్లు తెలిపారు. నిరక్షయరాస్యత అధికంగా ఉన్న మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పాఠశాల విద్యతో పాటు, కళాశాల విద్యను కూడా బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యను కోరినట్లు తెలిపారు. జూనియర్ కళాశాలకు నూతన భవనం కూడా మంజూరు చేయాలని మెమోరాండంలో పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల యొక్క అదనపు గదుల్లో కళాశాల నడుపుతున్నారని అన్నారు. నాలుగు గ్రూప్ ల విద్యార్థులను ఒకే రూమ్ లో కూర్చో పెట్టడంతో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు. ఏజెన్సీ మండలాల్లో ఉన్న జూనియర్ కళాశాలలను బాగు చేయాలని, వసతులు కల్పించాలని కోరినట్లు తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతంలోని పాఠశాల, కళాశాల విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కృష్ణ ఆదిత్యను కోరినట్లు తెలిపారు. నూతన కళాశాలలో వందమంది విద్యార్థులు బోధించే అధ్యాపకులు లేక నష్ట పోతుంటే అర్హత, అనుభవం కలిగిన స్థానికులు స్వచ్ఛందంగా విద్యార్థులకు బోధించినట్లు కృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకెళ్లారు. వారి సేవా భావాన్ని గుర్తించి వారినే కళాశాలలో అతిథి అధ్యాపకులుగా నియమిస్తే వారికి న్యాయం జరుగుతుందని కృష్ణ ఆదిత్య ని, ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్(ఆర్ జె డి )జయసుధ ని ప్రత్యేకంగా కోరినట్లు తెలియ పర్చారు. అధ్యాపకులు లేకుండా విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవడంతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెంకటాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు త్వరలోనే బోధన బోధనేతర సిబ్బందిని నియమిస్తామని, నూతన భవనం కూడా మంజూరు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య హామీ ఇచ్చారు. ఏజెన్సీ మండలాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అధ్యాపకుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. కళాశాల ప్రాంగణంలో వసతుల కల్పన కూడా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నత విద్యా వ్యవస్థ పటిష్టతకు కృషి చేస్తామన్న తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిశ ప్రేమ్ కుమార్, బాసని రమేష్, కోటేష్, పూనెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**వివరాలు వెల్లడించిన**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

రాత్రి ఇంటి కన్నపు నేరాలు మరియు బైక్ దొంగతలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అరెస్టు చేసి బంగారం, వెండి ఆభరణాలు, బైక్ లు, ఎల్ఈడి టీవీ, సెల్ ఫోన్ వీటి మొత్తం విలువ. ఇరవై లక్షల ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు స్వాధీనం చేసుకున్న కాటారం పోలీసులు. దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్ కు సంబంధించి వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్ తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల వివరములు ఇలా ఉన్నాయి. తాటికొండ స్వామి చరణ్ మున్నా, గాంధీనగర్ మంచిర్యాల , కురాసేన ఈశ్వర్ తిర్యాని, ఆసిఫాబాద్ జిల్లా, పనేం రాజేశ్ సిర్పోంచ, మహారా ష్ట్ర నిందితుల వద్ద నుండి స్వాధీన పరుచుకున్న వాటి వివరాలు... బంగారం ఆభరణాలు 17.3 తులలు (పదమూడు లక్షల యనభై నాలుగు వేల రూపాయలు ) ,వెండి ఆభరణాలు 83 తులలు , ఆరు బైకులు, ఒక ఎల్ఈడి టీవీ, ఒక సెల్ ఫోన్ లు ఉన్నాయి. ఎస్పీ కిరణ్ ఖరే తెలిపిన వివరాల ప్రకారం..కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో 27 10 2024 రోజున రాత్రి సమయంలో దొంగతనం జరగగా, బాధితుల ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసి, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి సీఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో మూడు టీములుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, గంగారం ఎక్స్ రోడ్ వద్ద గల సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించడం జరిగింది. నిందితులు మహారాష్ట్రలోని చంద్రాపూర్ దగ్గర రాజురా గ్రామం, ఘనపురం మండలంలోని చెల్పూర్, కొయ్యూర్ గ్రామం , హన్మకొండ సుబేదారి, మంథనిలోని గుంజమడుగు, పస్రా, మరియు కాటారం, పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ దొంగతనాలకు పాల్పడి, బంగారం, వెండి ఆభరణాలను మరియు మోటర్ సైకిల్ల ను రాత్రి పూట దొంగిలించేవారు. దొంగిలించిన సొత్తును అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. కాటారం మండలం శంకరంపల్లి లో దొంగతనం చేసిన సొత్తును, చోరీ చేసిన రెండు బైక్ లపై ముగ్గురు నిందితులు ములుగు జిల్లా పస్ర లో దొంగిలించిన సొత్తు, బైక్ లు అమ్ముదానికి వెళుతుండగా కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, మరియు సిబ్బంది ఆధ్వర్యంలో మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు. వీరిని విచారించగా వారు ఇంతకు ముందు చేసిన దొంగతములను ఒప్పుకున్నారని, మహారాష్ట్ర రాజుర లో హోండా షైన్ బైక్ , ఘనపురంలోని చెల్పూర్ లో యమహా బైక్ , కొయ్యర్ గ్రామం లో హీరో గ్లామర్ బైక్, హనుమకొండ అదాలత్ డీమార్ట్ ఎదురుగా షాప్ ముందు పార్క్ చేసిన కొత్త స్ప్లెండర్ బైక్, మంథనిలో గుంజపడుగు గ్రామంలో ఇంటి ముందు ఉన్న పల్సర్ బైక్ ను, కాటారం మండలం శంకరం పల్లి లో దొంగిలించిన ఎల్ఈడి టీవీ ని ఒకదాని వెనక ఒకటినిని దొంగిలించి మంచిర్యాలలోని నిందితుడైన స్వామి చరణ్ ఇంటి వద్ద దాచి పెట్టగా, కాట్నార పోలీసులు, పైన తెలిపిన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పై నిందితులపై గతంలో పలు కేసులు నమోదు అయినట్లు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. నేరాలనియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కేసు చేధనలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ ఈ. నాగార్జున రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, అడవి ముత్తారం ఎస్సై మహేందర్, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ రాజకుమార్, సిబ్బంది శీను, లక్ష్మిరాజ్, హరి, హరీష్, ప్రసాద్, జగన్, లవన్, ఐటీ కోర్ వేణు, హోంగార్డులు తిరుపతి ,రాజయ్య ఐటీ కోర్ వేణు ను ఎస్పి అభినందించి, నగదు అందించారు.



## ఎదురెదురుగా రెండు బైక్ లు ఢీ

**యువకులకు తీవ్ర గాయాలు,ఒకరు మృతి**

*మహాముత్తారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలం స్తంభంపల్లి (పికె ) సింగారం మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు కాగా ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనలో కాల్వాపెల్లికి చెందిన పిల్లి కుమార్ తలకు తీవ్ర గాయమై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న

*నెక్కొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



మండలంలోని చంద్రుగొండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి శివకృష్ణ-కళ్యాణిల నూతన దంపతుల వివాహ వేడుకలకు మాజీ జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న హాజరై వదూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన సిపిఎం పార్టీని బలోపేతం చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



గ్రామ గ్రామాన సిపిఎం పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలన సిపిఎం జిల్లా నాయకుడు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో గురువారం గౌడగాని రాములు నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్మారక స్థూపంకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడ్డారన్నారు. పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చకొడుతూ ప్రజల్లో చీలిక తీసుకురావడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, సిపిఎం మండల కమిటి సభ్యులు అక్కపెల్లి సుధాకర్, నర్సింహాస్వామి, తాళ్లపల్లి రవి, పేరబోయిన సాయిలు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## గ్రామాల్లో మహిళా సంఘాలను భలోపేతం చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

గ్రామాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఏపీఎం రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి మహిళా సభ్యురాలు సంఘంలో సభ్యత్వం పొందాలన్నారు. సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. అనంతరం మహిళలను సన్మానం చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సమాఖ్య అధ్యక్షురాలు అన్నారపు లలిత, సీబీవో ఆడిటర్ సంపత్, రజిత, కోశాధికారి సావిత్రి, సీసీలు పద్మ, బాబు, సంధ్యారాణి, అకౌంటెంట్ అరుణ, తదితరులున్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

**-సెక్టోరియల్ అధికారి సుభాష్**

*చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

దివ్యాంగుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా సెక్టోరియల్ అధికారి కుడికాల సుభాష్ అన్నారు. మండలంలోని ఎం.ఆర్సి కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలను మండల విద్యాశాఖాధికారి బైరి సరళ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధికారి మాట్లాడుతూ విద్యాశాఖ తరుపున అందిస్తున్న కృత్రిమ పరికరాలు, ఫిజియోథెరపీ, స్పీచ్‌థెరపీ, దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న అలవెన్స్ లు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదరం క్యాంపులు సదరం సర్టిఫికెట్‌లు పొందడంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని అలాగే దివ్యాంగ విద్యార్థులకు పింఛన్లు రావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఎంపిడివో నల్లా శ్రీవాణి, ఎంఈవో బైరి సరళ, కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం.రాజేష్, ఐఈఆర్‌పి రాము, ఎంఆర్‌సి సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి, సీఆర్పిలు సంపత్, బాలు, శిల్ప, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

*నెక్కొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



మొక్కలు నాటి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని సంరక్షించాలని నెక్కొండ మెడికల్ ఆఫీసర్ డా.తన్వీనర్ అన్నారు. గురువారం ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ జన్మదినం సందర్భంగా మండల వైద్యాధికారి చేతుల మీదుగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మొక్కను నాటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షణ చాలా ముఖ్యమని భూగోళ మనుగడకు మొక్కలు ఎంతో ప్రాధాన్యమైనవని, కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు పెంపకం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ సంజీవ, ఏఎన్ఎం యాకలక్ష్మి, ల్యాబ్ టెక్నిషియన్ మల్లేశం, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెన పథకాలపై కళాజాత

*దుగ్గొండి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీమ్ లీడర్ నెల్లుట్ల సుమన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట, చలపర్తి, మహ్మదాపురం గ్రామాల్లో గురువారం ప్రజాపాలన కళాజాత నిర్వహించారు. విజయోత్సవాలను జరుపుతున్న సందర్భంగా కళాజాత నిర్వహించారు. ముందుగా కళాకారులు ఆరు గ్యారంటీ పథకాలపై పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వం మాటతప్పకుండా ఇస్తుందని, గ్యాస్‌సిలెండర్, 500ల సబ్సిడీ, 200 యూనిట్లు ఉచిత కరెంటు, సన్నవడ్లకు 500 బోనస్ రైతు రుణమాఫీ రెండులక్షలు ఇలా ఒక్కొక్కటిగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమాలను మనకు అందిస్తుందని పాటల రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తాళ్ల సునిల్, పడిదెం రాజేందర్, బరిగెల రవీందర్, యోచన, బారపాక రాజు, తాళ్లపల్లి అశోక్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## స్వామి వారికి ప్రత్యేక అభిషేకం

*కాళేశ్వరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజపాలన దినోత్సవాలలో భాగంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ఉప ప్రధాన అర్చకులకు పనకంటి పణింద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శ్రేయస్సును ఆకాంక్షిస్తూ రాష్ట్రం ప్రతి రంగంలో అభివృద్ధి చెందాలని శ్రీ విజయ గణపతి స్వామి వార్లకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమం లో సుపారింటెడెంట్ బుర్రి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అర్చకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు సారవంతమైన నేలను అందించాలి

### ప్రపంచ మృతిక దినోత్సవ వేడుకల్లో

### మండల వ్యవసాయ అధికారి శ్రీజ

*మల్హార్ రావు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక (నేల) దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీజ మాట్లాడుతూ మానవ మనుగడకు నేల అనేది అన్నిటికంటే ముఖ్యమైందని ఆహార ఉత్పత్తికి కోసం నేల ఎంత సారవంతంగా ఉంటే అంత పంట దిగుబడి బాగుంటుంది కావున మన నేలని మనమే కాపాడుకోవాలి అని మితిమీరిన ఎరువులు, రసాయనాలు వాడకం వలన నేల కలుషితమై భూసారం తగ్గిపోతుందని తద్వారా భావితరాలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. భూమి సారవంతం అయ్యేవిధంగా రైతు సోదరులు వరి కొయ్యలను కాల్చకుండా భూమిలోనే దున్నాలని, పచ్చి రొట్టె ఎరువుల పెంపకం మరియు సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని రైతులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష, పృథ్వీ , సంధ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించండి

### వైద్యులను కోరిన దుద్దిల్ల శీను బాబు

*మల్హార్‌రావు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మండలానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందల రాహుల్ తల్లి నీలమ్మ అనారోగ్య సమస్యతో జిల్లా కేంద్రంలోని సురక్ష మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శీను బాబు ఆసుపత్రికి వెళ్లి నీలమ్మ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో మందల రాహుల్, విలాస్ రావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితం

### ఎస్సీ వర్గీకరణ..ఆపాలని చూస్తే ఖబర్దార్ ..

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్

*మల్హార్‌రావు, డిసెంబర్ 05, ప్రభాతవార్త*




మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో నరేష్ మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఫలించిన ఎస్సీ వర్గీకరణ పై కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు,వారి సొంత ప్రయోజనాల కోసం వర్గీకరణ వ్యతిరేక పోరాటం పేరుతో అమాయకపు మాలలను రెచ్చగొట్టి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తప్పుడు తీర్పు ఇచ్చిందని మనువాద స్ఫూర్తితో మాట్లాడుతున్నారు. అలాంటి వ్యక్తులు తమ స్వార్థం కోసం మాదిగల సుదీర్ఘ కోరికను తీర్చిన మంద కృష్ణ మాదిగను విమర్శించడం సరైన పద్ధతి కాదని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను భారత సమాజం ద్రోహులుగానే చూస్తుందని నరేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్ మాదిగ , సీనియర్ నాయకులు కేసారపు చంద్రయ్య మాదిగ, పులిగంటి నరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ ,యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు అరుణ్ మాదిగ, ఇందారపు కుమార్ మాదిగ, తుంగపల్లి సాత్విక్ మాదిగ, ఇందాక శ్రీను మాదిగ, ఇందారపు రఘువరన్ మాదిగ, కొలుగూరి సందీప్ మాదిగ, కేసారపు అరుణ్ మాదిగ, ఇందారపు చరణ్ మాదిగ, బూడిద సుదర్శన్ మాదిగ, ఇందారపు గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా: ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భూపాలపల్లి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కు డిపో మేనేజర్, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా పాలనలో మహా లక్ష్ములకు నిరాటంకంగా ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కు పలువురు శాలువా కప్పి సన్మానం చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినిలతో ఎమ్మెల్యే గ్రూపు ఫోటో దిగారు. అనంతరం ఆర్టీసీ డిపో ప్రాంగాణంలో డిఎం మరియు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే మొక్కను నాటరు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, శిరుపా. అనిల్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ జిల్లా నాయకులు క్యాతరాజు సాంబమూర్తి , ఉడుత మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచితంగా ఆలిన్ వన్ బుక్స్ పంపిణీ

*చిట్యాల ప్రభాతవార్త,డిసెంబర్ 5*



మండలంలోని జూకల్, జడల్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను గురువారం పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యుడు రవ్వ జగదీ శ్వర్ మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆల్ ఇన్ వన్ దోహదపడతాయని ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 50 పాఠశాలలకు ఆల్ ఇన్ వన్ బుక్స్ అందించినట్లు చెప్పారు.. పాఠశాల ప్రధానోపాధ్యా యు లు వాసంతి కృష్ణ, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శరత్ పటేల్ ఎన్నిక

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:*



యువజన కాంగ్రెస్ భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా భూపాలపల్లి మండలంలోని ఆజ్నానగర్ గ్రామానికి చెందిన మొదలకరి శరత్ పటేల్ ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో భూపాలపల్లి మండలం నుంచి పోటీలో నిలిచిన ఆయన 3036 ఓట్లు సాధించారు. తన ప్రత్యర్థిపై 1776 ఓట్లు ఆధిక్యాన్ని సాధించాడు. 2012 నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీకి అంకితభావంతో పని చేసుకుంటూ వస్తున్నాడు. రేవంత్ రెడ్డి వీరాభిమానిగా ఉన్న ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు చేరువయేందుకు గాను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చోరువతో ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శరత్ పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ శ్రేణులు అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:*



బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి పిలుపుమేరకు బారతీయ జనతా పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్యారంటీల గారడీని, ఆరు అబద్దాలు , 66మోసాలను ఎండగడుతూ, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలలు ప్రజలకు తెలిసేలా నిరసనగా బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి యాత్ర ప్రముఖ వెన్నంపల్లి పాపయ్య హాజరై ముందుగా బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతు అభివృద్ధిని పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే గాలికి వదిలేసినా పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగులన్నం పెట్టడం విజయం. వారి చావులు ఉత్సవం. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం విజయం. వారికి సంకెళ్లేయడం ఉత్సవం. రైతులను మోసం చేయడం విజయం. వారికి ఉరితాళ్లేయడం ఉత్సవం. ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయం.. వారి కన్నీళ్లు ఉత్సవం. ఇండ్లు ఇస్తమని మోసం చేయడం విజయం.. ఉన్న ఇండ్లు కూల్చడం ఉత్సవం. రుణమాఫీ చేస్తమని మాట తప్పడం విజయం.. అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవం. ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా? ప్రజల చావులు, గోసలే ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలని మండిపడ్డారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద సంక్షేమం అందిస్తామని చెప్పి మోసం చేసింది. అమలు అసాధ్యమని తెలిసినా మోసపూరిత హామీలను ఇచ్చి వాటి ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎలా మోసం చేస్తుందో ప్రజలకు అర్థమవుతోంది. తాము అమలు చేయలేమని తెలిసినా ఎన్నికలలో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అవి అయిపోగానే మరో ఎన్నికల్లోనూ అవే హామీలతో గారడీలు చేస్తూ ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తున్నారు. ఇది ప్రజలకు అర్థం కావడంతో ముందు దోషుల్లా నిలబడుతున్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో అమలు కాని హామీలనిచ్చి రాష్ట్రాల ప్రగతి పథాన్ని దివాళా దీశారు. ఇది ఆయా రాష్ట్రాల ప్రజలను దారుణంగా మోసం చేయడమే. ఇలాంటి నైతికత లేని రాజకీయాలకు పేదలు, యువత, రైతులు, మహిళలు మొదలైన వారు బాధితులవుతున్నారు. ఈ వర్గాలకు అందాల్సిన ప్రయోజనాలను తిరస్కరించడంతోపాటుగా అమల్లో ఉన్న పథకాల ద్వారా అందాల్సిన లబ్ధిని అందించకుండా వాటిని కూడా నిర్వీర్యం చేశారు. అధికారం కోసం కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారమని చెప్పి తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసిండు దగాకోరు రేవంత్. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టు తులం బంగారం ఏమైందంటూ జిల్లా అధ్యక్షులు నిషేధర్ నిలదీసి..ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమోళి గౌడ్ , కన్నం యుగంధర్, రాష్ట్ర ఎస్సీ మేర్చ నాయకుడు బట్టు రవి సభ్యత్వ జిల్లా ప్రముఖ జన్నె మొగిలి సహ ప్రముఖ దొంగల రాజేందర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి ఉపాధ్యక్షులు కోరే సుధాకర్ గిట్ల రాజిరెడ్డి చెక్కశంకర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలిఫ్ ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నాగరాజు రాష్ట్ర జిల్లా మండల నాయకులు దొంగల కుమార్ యాదవ్, మనోహర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## ప్రమాదంలో గాయాలైన కండక్టర్ ను పరామర్శించిన వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను

*డిసెంబర్ 5, ప్రభాతవార్త బాలసముద్రం :*

బుధవారం రాత్రి పస్రా తాడ్వాయి మధ్యలో వరంగల్ టు డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు కు లారీ కి జరిగిన ప్రమాదంలో కండక్టర్ కి గాయాలవ్వడంతో గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ హనుమకొండ డిస్పెన్సరీలో వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీ డి. విజయభాను పరామర్శించారు. ఈ సందర్భంగా డిస్పెన్సరీ డాక్టర్ కీర్తి తో రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ కండక్టర్ కు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఆర్టీసీ తార్నాక హాస్పిటల్ కు పంపించవలసిందిగా సూచించారు. అలాగే డిస్పెన్సరీ కి వచ్చిన కండక్టర్ కి మరియు కండక్టర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కండక్టర్ కి ఎటువంటి ఇబ్బంది లేకుండా



మెరుగైన వైద్యం అందుతుందని తెలియజేశారు.




# హనుమకొండ బస్టాండ్ లో ప్రజా పరిపాలన

### ప్రజా విజయోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా హాజరైన పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడి

*డిసెంబర్ 5, ప్రభాతవార్త బాలసముద్రం*

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన, ప్రజావిజయోత్సవాల కార్యక్రమం లో భాగంగా గురువారం టీజీఎస్ఆర్టీసీ రాష్ట్రమంతటా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా వరంగల్ రీజియన్ లోని అన్ని డిపోలలో జిల్లా హెడ్ క్వార్టర్ బస్ స్టేషన్ లో ప్రజాప్రతినిధులు ముఖ్యఅతిథిగా హాజరై విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. హనుమకొండ బస్ స్టేషన్లో అట్టహాసంగా జరిగిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు హాజరైనారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంగా ఆర్టీసీలో ప్రవేశపెట్టిన వివిధ అంశాల గురించి తెలియజేశారు. ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఓన్ చేసుకున్న విధానం అద్భుతమని, వరంగల్ రీజియన్ లో 9 డిపోలలో సుమారు 9 కోట్ల మంది మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణం చేసి సుమారు 403 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు అని తెలియజేశారు. హనుమకొండ బస్ స్టేషన్ ను సుమారు 100 కోట్లతో నూతనంగా నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణానికి కూడా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ బసవరాజు సారయ్య ఎం ఎల్ సి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరూ లబ్ధి పొందుతున్నారని ముఖ్యంగా పుణ్యక్షేత్ర దర్శనం, ఆసుపత్రులకు వారి రోజువారి పనులకు ఈ పథకాన్ని వినియోగించుకుని సుమారు తొమ్మిది కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఇప్పటివరకు వరంగల్ రీజియన్ బస్సులలో ప్రయాణించారు అని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి. విజయభాను గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా వరంగల్ రీజియన్ కి ఆర్థికంగా



ఆదాయం సమకూరి వరంగల్ రీజియన్ లాభాల్లో ఉందని అన్నారు. మహాలక్ష్మి పథకం సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం సుమారు 30 కొత్త ఎక్స్ప్రెస్ బస్సులు, పల్లె వెలుగు బస్సులు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం లహరి ఏసి 4 బస్సులు , లహరి నాన్ ఏసి 4 బస్సులు, 18 డీలక్స్ బస్సులు, 4 సెమీ డీలక్స్ బస్సులు మొత్తం 60 కొత్త బస్సు లు కూడా ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేశారు. అలాగే ప్రజలందరూ మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు అందరు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించాలని అన్నారు. కార్యక్రమానికి వరంగల్ రీజియన్ మేనేజర్ శ్రీ డి. విజయభాను అధ్యక్షత వహించగా, వరంగల్ రీజియన్ లో ఆర్టీసీ అధికారులైన శ్రీ కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ), శ్రీ జి. మాధవరావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ), ఈ. ఈ భాస్కర్, శ్రీ ఏ. రవీందర్, ఏవో , శ్రీమతి అర్పిత, పిఓ , మరియు వరంగల్ 1 డిపో, హనుమకొండ డిపో మేనేజర్లు వంగల మోహన్ రావు, ధరమ్ సింగ్ లు, ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు కీర్తి, మన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్లు సరస్వతి, నాజియా బేగం, సంతోష్ కుమార్, ఎం ఎఫ్ లు అమల, శ్రీనివాస్, చంద్రశేఖర్, స్టేషన్ మేనేజర్ ఏ.పీ. కుమార్, మరియు ఆర్టీసీ రీజినల్ కార్యాలయ సిబ్బంది కండక్టర్లు డ్రైవర్లు సూపర్వైజర్లు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తూ కేయూ బీఆర్ఎస్వి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అక్రమ కేసులతో అణచివేతలతో ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నాం అనుకోవడం ప్రభుత్వ దురాలోచన విధానానికి పరాకాష్ట అని బీఆర్ఎస్వీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా.పాలమాకుల కొమురయ్య, యూనివర్శిటీ ఇన్చార్జి జెట్టి రాజేందర్, హన్మకొండ జిల్లా కోఆర్డినేటర్ డా.అరూరి రంజిత్, రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ కేయూ మొదటి గేటు వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. గురువారం ఉదయం నుంచి రాష్ట్రంలోపోలీసులు చాలా దురుసుగా ప్రవర్తిస్తూ తమ పార్టీ శాసనసభ్యులను అరెస్టు చేయడం దుర్మార్గమని వాపోయారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఎమ్మెల్యేలను అరెస్టుచేయడం ముమ్మాటికి ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనన్నారు. తప్పకుండా ఈ ప్రతికార చర్యలకు ప్రభుత్వం స్వస్తిచెప్పాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ప్రజా తిరుగుబాటు వస్తుందని వారు హెచ్చరించారు.

## రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*పర్వతగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ అన్నారు. గురువారం పర్వతగిరి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో భారత రాజ్యాంగం దాని విశిష్టత దేశ పరక్షణలో రాజ్యాంగం యొక్క పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి సుమారు 100కు పైగా విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు నేడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహింబబోవు మీటింగ్లో నగదు బహుమతితో పాటు మెమంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగ్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బిక్షపతి, పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయులు మడత భాస్కర్, అంబేద్కర్ సంఘం నాయకులు జిల్లా ధర్మయ్య, బొట్ల భాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కందికట్ల అనిల్

*పర్వతగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా కందికట్ల అనిల్ ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్లైన్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికకావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంగంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు పరోక్షంగా ప్రత్యేకంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాలుగో రోజు చేరిన డిఎస్పి రిలే నిరాహార దీక్ష

*.శాయంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త:*

పేద,మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ ,ఎస్టీ, ఈబీసీ ప్రజలకు విద్య, వైద్యం ,భూమి ,ఇల్లు, ఉపాధి సాధించుటకై ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఏకశిల పార్క్ ఎదుట రిలే నిరాహార దీక్ష నాలుగో రోజు చేరింది. హక్కుల సాధన కై చేపడుతున్నా 4వ రోజు రిలే నిరాహార దీక్షను బీజేపీ జిల్లా నాయకులు తండా అశోక్,అడ్వకేట్ అనిలకుమార్, జిల్లా యోగగురు పోషలా శ్రీనివాస్ ప్రారంభించి మద్దతు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పై ఐదు డిమాండ్లతో కూడిన ప్లకార్డ్స్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పట్టుకొని నాలుగో రోజు దీక్షను కొనసాగిస్తున్నారు. ఈ రిలే నిరాహార దీక్షకు ధర్మ సమాజ్ పార్టీ శాయంపేట మండల ప్రధాన కార్యదర్శి మసికే మధుమహారాజ్ తో పాటు డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు సలీం పాషా, ప్రధాన కార్యదర్శి బరిగాల బాబు, కోశాధికారి కొట్టె యోసోబు, కార్యదర్శి కోగిల రూప, ఎల్ల స్వామి ప్రసాద్ రాజు ఉన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.ఎమ్మెల్యే

*శాయంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త:*



అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికీ చేరేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం శాయంపేట మండలంలోని నరసింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, గోవిందాపూర్, పెద్దకోడెపాక, కొప్పుల, కాట్రపల్లి, రాజుపల్లి, అప్పయ్యపల్లి, హుస్సేన్ పల్లి గ్రామాలతో పాటు శాయంపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాలల్లో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని నాగరాజుకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపీడీవో ఫణి చంద్ర, వ్యవసాయశాఖ అధికారి గంగజమున,చిందం రవి,దుబాసి కిష్టమూర్తి, నిమ్మల రమేష్ ,పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మారపెల్లి కట్టయ్య,చిట్టిరెడ్డి రాజిరెడ్డి,దామెరకొండ కొమురయ్య, వరదరాజులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయాలి

ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి
గుండెబోయిన చంద్ర య్య

**ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగారెంటీలు అమలు చేయాలని గురువారం ములుగు జిల్లా కేంద్రంలో లో ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయములో భాగంగా ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆఫీసు ముందు నిరసన తెలియజేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది మొదట ములుగు ప్రభుత్వ హాస్పటల్ నుండి కాలేజీ మీదుగా గాంధీ పార్కు మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండబోయిన చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సక్రమంగా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించినారు టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఎటువంటి తేడా లేదని అన్నారు తెలంగాణ ప్రభుత్వం సంవత్సరం పరిపాలన ఉత్సవాలు ఏం సాధించి జరుపుతున్నారని అన్నారు రాష్ట్రంలో నూటికి 70 ప్రజలు వ్యవసాయ మీద ఆధారపడి బ్రతుకుతున్నారని వ్యవసాయాన్ని ఆదుకుంటామని అన్నదాతలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ముఖ్యమంత్రి ప్రగల్బాలు మాట్లాడుతున్నాడని అన్నారు. రైతు భరోసా రెండు పంటలకు ఇవ్వకపోగా వానకాలం



రైతు భరోసా యాసింగి రైతు భరోసా ఇవ్వలేదని సంకురాత్రికి ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారని రైతు భరోసా సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం మూలంగా రైతులు వ్యవసాయం చేయలేక అప్పుల పాలవుతున్నారని పెట్టుబడి అందక పంటలు వేయలేక అనేక ఇబ్బందులు పడు తున్నారని ఇదేవిధంగా ప్రభుత్వం కుట పూర్తంగా వాయిదా మీద వాయిదా వేస్తూ వ్యవసాయ రంగాన్ని దివాలా దీవించే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ కు టిఆర్ఎస్ కు పరిపాలనలో తేడా లేదని ఎన్నికల ముందు మూసీ నది పేరు చెప్పలేదని లక్షల రూపాయలు సిటీ డెవలప్ అని రోజుకో మాట మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సంక్షేమాన్ని గాలికి వదిలేసి రాష్ట్రం టిఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని ముఖ్యమంత్రి పదేపదే మీడియా ముందు మాట్లాడుతున్నాడు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తానని హామీలు ఇచ్చారని విమర్శించినారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండు పంటలకు రైతు భరోసా 15 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయాలని అన్నారు రైతు భరోసా స్లాబు 7 ఎకరాలు 10 ఎకరాల నిర్ణయించడానికి సంవత్సరం బట్టితే వ్యవసాయం చేసేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేసినారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన పని చేయాలనుకుంటే వెంటనే ఇందిరమ్మ ఇల్లు రెండు లక్షల రూపాయల సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు 4000 6000 పెంచాలని మహిళలకు 2500 కౌలు రైతులకు 15000 వ్యవసాయ కార్మికులకు 12000 ఉచిత బస్సులు గ్రామీణ ప్రాంతం వరకు పెంచాలని డిమాండ్ చేసినారు. 10 ఎకరాల వరకు రైతులందరికీ రైతు భరోసా తక్షణమే బ్యాంకులు జమ చేయాలని యాసిన్ వానకాలం రెండు పంటల 15000 ఎకరాకు జమ చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాస రాజన్న సంగని రాజన్న జంగిల్ సుధాకర్ కామ రవి మద్దిలేని కోరన్న ముక్కాల మల్లయ్య వేముల శ్రీనాథ్ ఇమ్మడి ప్రవీణ్ మాతంగి కుమార్ స్వామి చెవుల సమ్మయ్య కామరాయమలు టీబీ సారా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కల చిత్రపటానికి పాలాభిషేకం

*ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి గారికి, మంత్రి సీతక్క గారి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు..ఐటీడీఏ లకు ప్రత్యేక నిధుల ద్వారా ఇళ్లు కేటాయించినందుకు, పాలాభిషేకం బాణసంచా కాల్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుమంత్రి సీతక్క గారి కృషి వల్ల ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ములుగు జిల్లా ప్రజల్లో ఆనందాన్ని నింపిందిఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందాలనే దృఢ నిశ్చయంతో ఈ రోజు రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏ లకు ప్రత్యేక నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారుఇటీవలే ములుగు జిల్లాలో మంత్రి సీతక్క గారి కృషి వల్ల మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించడం, ములుగు జిల్లాకి బస్ డిపో మంజూరు చేస్తూ ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం, రాబోయే రోజుల్లో ములుగు పట్టణాన్ని మున్సిపాలిటీ గా ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ములుగు జిల్లా అభివృద్ధి చేయడంలో మంత్రి సీతక్క గారు ఎంతో కట్టుబడి ఉన్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు అన్నారుఐటీడీఏ పరిధిలోని గ్రామాలకు గృహ నిర్మాణ



వ్యయం గురించి ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి జరగాలని ఈ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి చిత్రపటానికి ములుగు జిల్లా కేంద్రంలో పాలాభిషేకం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి గారు,నాయకులు,సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# మెపా ములుగు జిల్లా అధ్యక్షుడిగా అచ్చునూరి కిషన్ ముదిరాజ్ నియామకం

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర కమిటీ.

ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : గురువారం నాడు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) కార్యాలయం హన్మకొండలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ..ములుగు జిల్లా మెపా అధ్యక్షులుగా అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ను రాష్ట్ర కమిటీ కార్యవర్గం సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ లు ఎన్నిక చేసారు. అనంతరం రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా కిషన్ ముదిరాజ్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ.... ములుగు జిల్లా లో అన్ని మండల కమిటీ లు ఏర్పాటు చేస్తానని, జాతి అభివృద్ధి, ఐక్యత కోసం, రిజర్వేషన్ సాధన కోసం కృషి చేస్తానని, ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రదాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈ సమావేశ ముఖ్య అతిథి మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. ప్రభుత్వం పైన రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ముదిరాజుల కోసం మెపా ఎల్లవేళలా ముందు నడుస్తుందని ముదిరాజుల విద్యా, ఉద్యోగాల కోసం కృషి చేస్తుందని, నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామ కృష్ణ ముదిరాజ్ , తాళ్ళ రవీందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి సుంచ ప్రశాంత్, బోల్ల రాజు, ఈరబోయిన వినోద్‌లతో పాటు ముదిరాజ్ కుల బందువులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ప్రజాపాలన విజయోత్సవాలపై సారథి కళాకారుల కళాయాత్ర

*ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం గురువారం ములుగు మండలం వెంకటేశ్వర్ల పల్లే, నౌశ్య తండ, మాన్ సింగ్ తండ గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## ఆడపిల్లను రక్షిద్దాం.. చదివిద్దాం

బాలల బంగారు భవిష్యత్తుకై హక్కులపై అవగాహన
బాలలపై లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012
జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సోషల్ వర్కర్ జ్యోతి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఆడపిల్లను రక్షిద్దాం.. బతకనిద్దాం.. చదివిద్దామని ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ జ్యోతి తెలిపారు. గురువారంగోవిందరావుపేట మండలంలోని చల్వాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు,మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ, ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం చంద్రరెడ్డి మాట్లాడుతూ, బాలలు విద్యార్థి దశలో మంచి అలవాట్లు, మంచి గుణాలు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటిని సాధించాలని తెలిపారు. అదేవిధంగా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం, నుండి సోషల్ వర్కర్, జ్యోతి మాట్లాడుతూ, పోక్సో చట్టం 2012, మరియు బాల్య వివాహాల నిరోధక చట్టం 2006, ఈ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక వేధింపులు, నుండి గెలుపు చెందడానికి వారిలో మంచి అలవాట్లు నేర్పుకునే,పద్ధతుల గురించి అవగాహన కల్పించామని ఆమె అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నాగమణి మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయగలరు అనితామె అన్నారు.స్రవంతి మాట్లాడుతూ, తమను తాము కాపాడుకొనేలా, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే చట్టపరమైన రక్షణ పొందేలా జిల్లాలోని బాలల బాలికలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. సఖి కేంద్రం నుండి సాధన మాట్లాడుతూ, సఖి కేంద్రంలో ఐదు రకాల సేవలు ఉంటాయని ఆ సేవల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**మేడారం పరిధి గ్రామాల్లో విషాధచాయలు**
**ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని**
**మనస్తాపానికి గురైన వైనం**
**పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు**
**కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్న పోలీసులు**

*తాడ్వాయి, డిసెంబర్ 05, (ప్రభాతవార్త):*
మండలంలోని మేడారం గ్రామానికి చెందిన పులిమాదిరి క్రాంతి కుమార్ (25) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. కుటుంబ సభ్యులతో పాటు



గ్రామంలోని వారంతా ఉదయం పొలం పనులకు వెళ్లారు. ఈ క్రమంలో ఇంటి వద్దనే ఉన్న క్రాంతి కుమార్ మనస్తాపానికి గురై ఉన్నాడు. పొలం పని ముగియగానే మధ్యాహ్నం సహయంలోగా తండ్రి సమ్మయ్య ఇంటికి వచ్చాడు. తలుపు తీసి చూడగానే ఇంట్లోని ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఉన్నాడని తెలిపాడు. విషయం తెలుసుకోగా, ప్రేమించిన అమ్మాయి తనను కాదని వేరే యువకుడితో పరిచయం పెట్టుకున్నట్లు తెలియడంతో మనస్తాపానికి గురై ఆత్మ హత్యకు పాల్పడినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసిందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో సంఘటనా స్థలానికి వెళ్లి ధర్యాప్తు చేపట్టారు. తల్లిదండ్రులు కుమారుడు మృతి ఫిర్యాదు చేశారు. అందరితో కలిఇస మెలిసి ఉండే క్రాంతి కుమార్ మృతితో మేడారంలో విషాద చాయలు నెలకొన్నాయి.

# మేడారంపై జాతర కమిటి ఒప్పందం అమలు ఏది ... ?

**హైకోర్టు తీర్పును అణచివేస్తున్న**
**ఎండోమెంట్ కమిషనర్**
**నాలుగు అణాలు చెల్లింపు, లేదా**
**ట్రస్టు బోర్డు చైర్మన్ పదవి ఇవ్వాలి**
**జాతర కమిటీ సభ్యులు 1939లో**
**ఒప్పందం ప్రకారం ఇవ్వాలి**
**కొర్నిబెల్లి బుచ్చయ్య వారసులకు**
**ఇవ్వాలని ఒప్పందం ప్రతంలో ఉంది**
**ఎండోమెంట్ పై అధికారులకు**
**హైకోర్టు తీర్పు పత్రాలను**
**సమర్పించితిమి**

*తాడ్వాయి, డిసెంబర్ 05, (ప్రభాతవార్త):*
మేడారం పై జాతర అప్పటి కమిటీ ఒప్పందం అమలు లేదేమి అని కొర్నిబెల్లి బుచ్చయ్య వారసులు ఎండోమెంట్ పై అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ సమర్పించగా, క్షుణ్ణంగా పరిశీలించిన హైకోర్టు ఆ ఒప్పంద పత్రాలను పరిశీలించారు. 1939లో జాతర నిర్వహణలో ముగ్గురు వ్యక్తులు కొర్నిబెల్లి



బుచ్చయ్య, చందా పరమయ్య, సిద్దబోయిన పెద్ద పుల్లయ్య, చిన్న పుల్లయ్య కలిసి జాతర నిర్వహణపై చర్చించుకున్నట్లు ఆ ఒప్పంద పత్రంలో ఉంది. ఈ ముగ్గురితోనే జ రగాలని వ్రాసుకున్నారు. ఆ పత్రాలను హైకోర్టు ముందు ఉంచగా, జాతరకు వచ్చిన పైసల్లో నాలుగు అణాలను బుచ్చయ్య వారసులకు ప్రభుత్వం ఎండోమెంట్ శాఖ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని పన ప్రతాల్లో ఉంది. లేని పక్షంలో ట్రస్టు కమిటీ చైర్మన్ పదవి బుచ్చయ్య వారసులకు ఇవ్వాలని ఆ పత్రంలో తీర్మాణించుకున్నారు. కానీ ఐదేళ్లకాలం నుండి బుచ్చయ్య కమిటీ ఒప్పంద పత్రాలను ఎండోమెంట్ అధికారుల దృష్టికి గతంలో తీసుకెళ్లడం జరిగింది. ఇదిగో అదిగో అంటూ కాల యాపన చేస్తూ కమిషనర్ వద్దనే మభ్యపెట్టడం జరిగింది. ఈ మధ్య కాలంలో బుచ్చయ్య వారసులు ఈ విషయాన్ని తెలుసుకొని ఒప్పంద పత్రాన్ని హై కోర్టులో సమర్పించారు. 1939 నుండి బుచ్చయ్యవారసులకు ఎండోమెంట్ అధికారులు వాటా ధనాన్ని ఇవ్వడం లేదు. ఈ విషయం బుచ్చయ్య వారసులు కె. రాఘవరావు, నారాయణ, శివయ్య మరికొందరు హై కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలేదని ఆరోపిస్తున్నారు. మేడారం ఈవో, కమిషనర్, జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పీవోలకు హైకోర్టు ఇచ్చిన తీర్పు పత్రాన్ని సమర్పించామని అన్నారు. ఇప్పటికీ ఎలాంటి సమాధానం రాలేదని అంటున్నారు. మూడు వైపుల నుండి కూడా సమాధానం రాకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పీవో, ఎండోమెంట్ ఈవో , కమిషనర్ లు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పట్లో జాతర బాధ్యతలను భుజాలపై వేసుకొని ఇద్దరు సభ్యులతో ఏదో విధంగా జాతర నిర్వహించే వారు. నైజాం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా నిజాం ప్రభుత్వం జాతర నిర్వహించుకోమని తాఖీదు ఇచ్చిందన్నారు. అప్పటి నుండి మేడారంలో జాతర సాగుతుందని అన్నారు. కానీ ముగ్గురు పెద్ద మనషుల ఒప్పందం ప్రకారం నాలుగు అ ణాల వాటాకానీ, కమిటీ చైర్మన్ పదవి ని కానీ ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా హైకోర్టు తీర్పును అమలు చే యకపోతే ఎండోమెంట్ అధికారులపై మరొక పిటిషన్ దాఖలు చేస్తామని హెచ్చరించారు.

# ఏటూరునాగారం వార్త

## రాష్ట్రవ్యాప్త సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విజయవంతం చేయాలి

**ఎంఈవోకు సమ్మె నోటీసు**
**అందజేసిన ఉద్యోగుల సమగ్ర శిక్ష సంఘం**

*ఏటూరునాగారం, డిసెంబర్ 05, (ప్రభాతవార్త):*



విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ ఈనెల 6, 7వ తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సమగ్ర సమ్మెకు రాష్ట్రవ్యాప్త సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుల పిలుపు మేరకు ములుగు జిల్లా, ఏటూరునాగారం మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్యకు గురువారం సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం,శనివారం (6,7)వ తేదీలలో చేపట్టనున్న ఈ సమ్మెను విజయవంతం చేయాలని ఉద్యోగులకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి 2023 సెప్టెంబర్ 16వ తేదీన పిసిసి అధ్యక్ష హోదాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే టీ తాగే సమయంలోనే మా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారని, ఇప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులు వెంటనే రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఉద్యోగుల సంఘాలు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి ఏటూరునాగారం సిబ్బంది, మరియు ఏటూరునాగారం కేజీబివి సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని బంధువులకు బియ్యం అందజేత

*ఏటూరునాగారం, డిసెంబర్ 05, (ప్రభాతవార్త):*
గత ఏడాది వేములవాడు వెళ్లా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంతయ్య కుటుంబానికి శ్రీదేవి శరన్నవరాత్రుల స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం 50 కేజీల బియ్యం



అందజేయడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో కాంతయ్య, ఆయన భార్య, కుమార్తె మృతి చెందడం జరిగింది. వారి సంవత్సరిక కార్యక్రమానికి స్టార్ యూత్ ఉత్సవ కమిటీ 50 కేజీల బియ్యాన్ని వారి బంధువులకు అందజేయడం జరిగింది. వెలకుర్తి లక్ష్మణాచారి, చెల్పూరి రంగనాథం, ముక్కెర భిక్షపతి, తవల్లయ్య, పుష్ప,శ్రీనివాస్, శిరీష, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృత్యు ఘోషగా జలగలంచ రోడ్డు ....!

**మొన్నటి రోడ్డు ప్రమాదం మృత్యు**
**ఘోషను తలపించింది**
**తీవ్రంగా గాయపడిన 30 మందిలో**
**ఇద్దరి పరిస్థితి విషమం**
**మరొక భూకంపం వలనే బస్సు**
**ప్రమాదం వైనం**
**ఎంత మంది ప్రాణాలు తీస్తారని**
**ధ్వజమెత్తిన ప్రయాణికులు**
**పస్ర, తాడ్వాయి పోలీసుల**
**సేవలు మరువలేనివి**

*తాడ్వాయి, డిసెంబర్ 05, (ప్రభాతవార్త):*
జలగలంచ రోడ్డు మృత్యుఘోషను తలపిస్తుంది. తాడ్వాయికి సమీపంలో హైవే రోడ్డుపై ఉన్న జలగలంచ వాగు ఎల్లకాలం ప్రవహిస్తుంది. రెండు రోజుల క్రిందట బస్సు లారీని ఢీ కొట్టిన ఘోరమైన దుర్ఘటన ఉమ్మడి వరంగల్ జిల్లాలో కలకలం రేపింది. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. బస్సును పైవులతో వెళ్తున్న లారీ వేగతంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ప్రయాణికులు పెద్ద భూకంపం వచ్చినట్లుగా కేకలు వేశారు. అసలు ఏం జరిగిందో కూడా ప్రయాణికులకు తెలియలేదు. తలకు, ముఖాలకు, కాళ్లకు, చేతులకు గాయాలైనాయి. ఒక్కొక్కరు కేకలు వేస్తూ క్రిందికి దిగారు. చీకటి సమయంలో బస్సును లారీ ఢీ కొట్టినట్లు తెలిసింది. అంబులెన్స్ లో వారిని ములుగు ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంత వరంగల్ ఎంజిఎంకు తరలించారు. బస్సు ప్రమాదం దారుణంగా



జరిగింది. మృత్యుఘోషను తలపించిందని ప్రయాణికులందరూ అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. బస్సు ఎడమవైపున కదిలితే వాగులో పడేది. బస్సులో ఉన్న వాళ్లంతా ఊపిరి ఆడక బస్సులోనే సజీవంగా ప్రాణాలు వదిలేవారు. లారీ ఢీ కొట్టగా తలకు, ముఖాలకు, కాళ్లకు బలమైన గాయాలు తగలిన ఈ దుర్ఘటనతో ప్రయాణికులను ఆందోళనకు గురి చేసింది. ఈ విషయం తెలిసి చాలా మంది ప్రయాణికులు పరామర్శించడానికి వెళ్లారు. బస్సులో గాయాలతో ఉన్న ప్రయాణికులను బయటకు తీశారు. ఈ విషయం వరంగల్ జిల్లా వ్యాప్తంగా తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క వైద్యులకు ఫోన్ ద్వారా మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ విషయం తె లియడంతో పస్ర సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి పోలీసుల బలగాలతో సేవలందించి వాహనాలు నడిచే విధంగా సేవలు చేపట్టారు , జలగలంచ రోడ్డుపై ప్రతి రోజు, వారంలో ఏదో ఒక రోజు వాహనాలు ఢీ కొనడం, బోల్తా పడటం జరుగుతూనే ఉంది. రెండు క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం చాలా పెద్దది. 30 మంది ప్రాణాలు గాలిలో కలిసే విధంగా మృత్యుఘోషను తలపించింది. పిల్లలు, మహిళలు,వృద్దులకు తీవ్ర గాయాలై అడవిలో వారి చేసిన రోధనలు మిన్నంటాయి. ఇప్పటికైనా జలగలంచ రోడ్డును బాగు చేసి వంతెనకు ఇరువైపులా వంతెనకు రక్షణ కడ్డీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# మహిళా సంఘంలో వసూళ్ళ దందా

**నడికూడ,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా మహిళలకు రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తుంటే గ్రామాల్లో మహిళా సంఘాల గ్రూపులకు ఇచ్చే రుణాలపై మహిళా గ్రామ సమాఖ్య వీవోఏలు కొందరు మహిళ సంఘం సభ్యుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్టుగా గ్రామాల్లోని మహిళల నుండి పలు ఆరోపణలు వినవస్తున్నాయి.గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళలకు తక్కువ వడ్డీకి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుంది.ఈ రుణాలతో గ్రామాల్లో చిన్న చిన్న వ్యాపారాలతో మహిళలకు ఉపాది కలుగుతుంది.గ్రామాల్లో ఎక్కువగా నిరక్షరాస్య మహిళలు ఉండడంతో వీరిని ఆర్గనైజ్ చేయడానికి గ్రామాల్లో సంఘాల మీద వీవోఏలు ఉంటారు.మహిళా సంఘాలకు రుణాలు ఇప్పిండంలో వీవోఏల పాత్ర కీలకంగా ఉంటుంది.వీరు సంఘం సభ్యులతో ప్రతీ నెల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తారు.వీరు గ్రూపు సంఘం సభ్యులతో తీర్మాణం చేయించి బ్యాంకుల ద్వారా సంఘానికి రుణం ఇప్పించడం జరుగుతుంది.సంఘం సభ్యులు తిరిగి బ్యాంకుకు నెల వారిగా వాయిదాలు చెల్లిస్తారు.

నడికూడ మండల పరిదిలోని పలు గ్రామాల్లో గ్రామ సమాఖ్య వీవోఏలు సంఘం సభ్యులకు రుణం ఇప్పించి లక్షకు కొంత అని వసూలు చేస్తున్నారనే ఆరోపణలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.పది లక్షల రూపాయల లోన్‌కు పది నుండి పదిహేను వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టుగా తెలుస్తున్న సమాచారం.మహిళలను ఆర్థికంగా భలోపేతం చేయడం కోసం ప్రభుత్వమే రుణాలు ఇస్తుంటే వసూల్ల పేరుతో గ్రామాల్లోని వీవోఏలు డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వ ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు,ప్రజాప్రతినిదులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జిల్లా ప్రజల అభినందనలు పొందుతున్న జనగామ పోలీస్..

**- ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వరదిశగా అడుగులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా ప్రజల అభినందనలు పొందుతున్న జనగామ పోలీసులు ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వర దిశగా అడుగులు వేస్తుందని మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగైదు నెలల క్రితం న్యాయవాదులచే రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు ఎదుర్కొన్న జనగామ పోలీసులు ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురైన సంగతి తెలిసిందే.. అనంతరం అప్పుడున్న పరిస్థితుల్లోనగర పోలీస్ కమిషనర్ దామోదర్‌రెడ్డిని జనగామ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. వారు జనగామ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తన పరిధిలోని అంశాలను పూర్తిగా అవగాహన చేసుకొని జనగామలో సున్నితమైన రాజకీయ అంశాలకు సంబంధించిన వివాదాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన సందర్భంలో సైతం తనపై ఉన్నతాధికారుల తోడ్పాటుతో ఎస్‌హెచ్‌ఓ దామోదర్‌రెడ్డి వివాదాలు ముదురకుండా చర్యలు తీసుకున్నారన్న ప్రచారం ఉందని తెలిపారు. యదా రాజా తదా ప్రజలు అనే నానుడి విన్నాం కానీ ఇక్కడ మనం యధా అధికారి తదా సిబ్బంది అనుకునేలా గత ఆగస్టు చివరన, సెప్టెంబరు నెలలో కురిసిన భారీ వర్షాలయ సమయంలో రఘునాథపల్లి మండల హైవే రోడ్డుపై భారీగా వర్షం నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ స్వయంగా అక్కడికి వెళ్లి త్వరితగతిన సమస్యను పరిష్కరించి ప్రజల మద్దతు పొందారు. అదేస్ఫూర్తితో పనిచేయాలి అనుకున్నారేమో కింది స్థాయి పోలీసు అధికారులు అందుకు అనుగుణంగానే రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉన్న జనగామలో ప్రతీ అంశాన్ని సున్నితంగా పరిష్కరిసునతన్నారు. ఇక ప్రజా సమస్యలపై దృష్టి విషయానికి వస్తే జనగామ జిల్లాకేంద్రం అయిన తరువాత జనగామ పట్టణంలోని అంతర్గత ప్రధాన రోడ్డు ఆక్రమణకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో సమస్యను పరిష్కరించేందుకు జనగామ పోలీసులు నడుం కట్టారు. పేదలకు ఇబ్బంది కలుగకుండా రోడ్ల ఆక్రమణలు తొలగిస్తూ జనగామ ఏసీపీ పార్థసారథి పర్యవేక్షణలో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయడానికి నిర్ణయించినట్లు తెలిసింది. ముఖ్యంగా మైనర్, త్రిపుల్ రైడ్ చేసే వారిపై, మొదటి మూడునాలుగు రోజులు వాహనదారులకు ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగిస్తూ తదుపరి నిబంధనలు కఠినతరం చేయనున్నట్లు తెలిసింది. రోడ్ల ఆక్రమణలు జనగామ పోలీసులు తొలగిస్తుంటే ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా బస్టాండ్‌ప్రభుత్వ ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో పోలీస్ ఔట్ పోస్టులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. మహిళల భద్రత విషయంలో షీ టీమ్స్ తనపని విధానాన్ని చూపెట్టబోతుందని అంటున్నారు. మొత్తానికి ప్రజల



ప్రభుత్వాల ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్న జనగామ పోలీసు యంత్రాంగానికి ప్రజలు అభినందనలు తెలియచేస్తుండడం విశేషం.

# మైత్రి ట్రాన్స్‌క్లినిక్‌ను వినియోగించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ, డిసెంబరు5 ప్రభాతవార్త :*

జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ట్రాన్స్‌జెండర్‌ల కోసం తెలంగాణలోని అన్ని జిల్లాల్లో మైత్రి ట్రాన్స్ క్లినిక్‌లను ఈనెల 2వ తేదీన సీఎం ప్రారంభించారు. అందులో భాగంగా గురువారం వికలాంగులు, వయోవృద్దులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే ఈ మైత్రి ట్రాన్స్‌క్లినిక్‌ను వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ గురువారం ఈ క్లినిక్ నడుస్తుందని తెలిపారు. అదేవిధంగా ట్రాన్స్‌జెండర్లు గుర్తింపు ఐడీ కార్డులు లేనివారు దరఖాస్తు చేసుకొని పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.రవీందర్, సీడీపీవో రమా దేవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ చింతకింది రాజు, సదానందం, మైత్రి ట్రాన్స్ క్లినిక్ స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, డా.అచ్యుత, ప్రశాంతి పాల్గొన్నారు.



# పేదింటి పెళ్లికి పెద్దన్నలా కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, డిసెంబరు5 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన కుందారపు రవి-లావణ్య కుమార్తె మానస వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లికానుకగా కోడూరు శివకుమార్‌గౌడ్ రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లగ సిద్దిరాములు, చెవిటి శ్రీకాంత్, బింగి భరత్, చెవిటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# హోంగార్డ్ ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ**

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

నేడు హోమ్ గార్డ్ ల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ. ప్రభుత్వాలు మారిన హోంగార్డు ల సమస్యలు సమస్యలు



గానే ఉన్నాయని గత ప్రభుత్వం వారి సమస్యలను గాలికి వొదిలేసి, వారితో వెట్టి చాకిరీ చేయించుకుని వారి కనీస అవసరాలు కూడా పట్టించుకోలేదు.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని పట్టించుకోవడం లేదని వారికీ పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికి హోమ్ గార్డ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, వారికీ ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలని, పోలీసులతో సమానంగా వారికీ మరణించిన అనంతరం కుటుంబానికి భద్రత కల్పించాలని, వారికీ రిటైర్మెంట్, సెలువుల విషయం లో మరియు చలీ చాలని వేతనాలతో కుటుంబం గడవలేని స్థితిలో హోమ్ గార్డ్ ల కుటుంబాలు ఉన్నావని రాబోయే బీజేపీ ప్రభుత్వం లో వీరి సమస్యలను మొదటి ప్రాధాన్యత గా వీరికి న్యాయం చేస్తుంది అని. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హోమ్ గార్డ్ ల సమస్యలు పరిష్కరించాలని. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోమ్ గార్డ్ ల విషయం లో స్పందించడం లేదని డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు.

# మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష

**నడికూడ,ప్రభాతవార్త:**

తెలంగాణ గణిత ఫోరం నడికూడ మండల శాఖ ఆద్వర్యంలో నడికూడ జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి గణిత పరిక్ష నిర్వహించినట్లు టిఎమ్ఎఫ్ నడికూడ మండల శాఖ అద్యక్షులు మోడెం రాజేందర్‌బాబు,ప్రధానకార్యదర్శి బి.రజినికాంత్ తెలిపారు.దాదాపు 30 మంది విద్యార్థులు ఈ పరిక్షలో



పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా నడికూడ మండల విధ్యాధికారి కె హన్మంతరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంగా ఇష్టంగా నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని,గణితాన్ని ప్రాథమిక స్థాయి నుండి నేర్చుకోవాలని తెలిపారు.

టిఎమ్ఎఫ్ నడికూడ మండల శాఖ రాజేందర్‌బాబు మాట్లాడుతూ అన్ని సబ్జెక్టుల కంటే గణితం విశిష్టమైనది గణితం బాగా వచ్చిన వారు జీవితంలో ఏదైనా సాదించవచ్చని తెలిపారు.ఈ ప్రతిభ పరిక్షలో మొదటి భహుమతి వరికోల్ పాఠశాల విద్యార్థి రాంచరణ్,రెండవ భహుమతి వరికోల్ పాఠశాల విద్యార్థి సాయితేజ.మూడవ భహుమతి నార్లాపూర్ పాఠశాల విద్యార్థి భరత్‌లకు ఎమ్ఈఓ చేతుల మీదులుగా ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు శ్రీనివాస్,గణిత ఉపాద్యాయులు కాళ్యాణి, రాజయ్య,బాలాజి,సునిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తగిన మొక్కలను పెంచాలి

**హన్మకొండ డీఆర్‌డిఏ,పిడి శ్రీను**

**నడికూడ,ప్రభాతవార్త:** మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో హన్మకొండ డీఆర్‌డిఓ,పిడి శ్రీను పర్యటించి గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న నర్సరీ పరిశీలించారు.రాబోయే కాలానికి తగిన మొక్కలను పెంచాలని సూచించారు.ఇందులో భాగంగా గ్రామంలోని పెరమాండ్ల రాజయ్య ఇంటి వద్ద పశువుల పాక నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ ఏపిఓ ఈసి పంచాయతీ కార్యదర్శి,టిఏలు,ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవాల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

## వరంగల్ తూర్పులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

## రూ 1.35 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

## ఎంజీఎంలో ఓపి రోగుల కోసం కంప్యూటర్, ఫార్మసీ కౌంటర్లను నగర మేయర్, జిల్లా కలెక్టర్, కమిషనర్ తో కలిసి ప్రారంభించిన మంత్రి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ నగరంలోని ప్రభు త్వమహాత్మా గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను, జిడబ్ల్యూఎంసి పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ. 1.35 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, ఎంజీఎంలో ఓపి రోగుల కోసం ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శార దబల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి గురువారం ప్రారంభించారు. స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో నగర మేయర్ జిల్లా కలెక్టర్లు, బల్దియా కమిషనర్, డి ఎఫ్ ఓ లతో కలిసి మంత్రి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ, వ్యాపార, విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామన్నారు. . ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లకు క్యాంటీన్లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చెన్నారావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగు తల్లి టి ఎల్ ఎఫ్ లకు మంత్రి కొండా సురేఖ, మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి ట్రోఫీ బహుకరించి వారిని సన్మానించారు.ఎంజీఎంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఉత్తర తెలంగాణకు గుండెకాయలా ఉన్న ఎంజెఎం ఆసుపత్రికు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల నుండి వివిధ ఆరోగ్య సమస్యల చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంజీఎం ను సందర్శించి రోగులకు మెరుగైన సేవలు అందించుటకు మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారని తెలిపారు. ఎంజీఎం లో ఓపి రోగుల సౌకర్యార్థం నవీకరించిన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను ప్రారంభించుకోవడం వల్ల రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. ఓపి కౌంటర్ వద్దే రోగి కు సంబంధించిన చికిత్స కొరకు ఏ డాక్టర్ వద్దకు, ఏ గదికి వెళ్లాలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా తెలియజేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఓపి విభాగంలో సుమారు 3000 మంది వైద్య సేవలు పొందుతారని, రోగుల సౌకర్యార్థం నాలుగు కౌంటర్ల నుండి 10 కు పెంచామన్నారు. రోగులు గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. రిపీట్ ఓ.పి కోసం ఓ.పి షెడ్ లో ప్రత్యేక గదిని అందుబాటులోకి తేవడంతో పాటు రోగుల సహాయకులు సేద తీర్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను దశలవారీగా మరింత అభివృద్ధి చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా డయాలసిస్, హృద్యోగ, పీడియాట్రిక్ విభాగాలను ప్రభుత్వ, సి ఎస్ ఆర్, తదితర నిధుల ద్వారా మరింత బలోపేతం చేసి ఎలాంటి రోగులకైన అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 42వ డివిజన్ లో స్మార్ట్ సిటీ పథకం క్రింద 28 లక్షల 78 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్ ను, 27 వ డివిజన్ లో 46 లక్షల 48 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వెంకట్రామ జంక్షన్ ను ప్రారంభించారు. అదేవిధంగా బల్దియా సాధారణ నిధులతో 19 వ డివిజన్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో వివేకనంద కాలనీలో నిర్మించే సీసీ రోడ్లు, మురుగు కాలువలను, 18వ డివిజన్ లో ప్రతాప్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లు మురుగు కాలువలు, అబ్బనీ కుంట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఎంజీఎం పర్యవేక్షకులు శశి కుమార్, ఆర్ ఎంఓలు మురళి శ్రీనివాస్, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





వరంగల్ వార్త



## కేజీబివీ కళాశాలలో నర్సింగ్ ఉద్యోగానికి దరఖాస్తు ఆహ్వానం...

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలకు పీజీసిఆర్టి నర్సింగ్ ఉద్యోగానికి అతిథి అధ్యాపకరాలుగా తాత్కాలిక పద్ధతి ప్రకారం 2024 2025. విద్యా సంవత్సరానికి పాఠశాలలో పనిచేయడానికి విద్య హర్వత కలిగిన మహిళ నుండి దరఖాస్తులను కోరడమైందని ప్రిన్స్ పాల్ అనిత దేవి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వఆదేశాల మేరకు దరఖాస్తు చేయువారు ఏదైనా యూనివర్సిటీ న్నుడి బిఎస్సి . ఎమ్మెస్సీ నర్సింగ్ హార్వత కలిగి ఉండాలని సెలెక్ట్ అయినా వారికి గౌరవ వేతనం కింద 23000రూ హర్వత కలిగిన స్థానికేతరులు ఈనెల 6 12 2024 న్నుడి 8122024 వరకు స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అనిత దేవి తెలిపారు...




## ఎల్కతుర్తిలో నేడు అంబేద్కర్ వర్ధంతి ఉత్సవాలు...

### హాజరవుతున్న ప్రముఖులు గోర్రె థామస్

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని వివిధ గ్రామాలలో సంబంధించిన అంబేద్కర్ వాదులు అంబేద్కర్ ఆలోచన విధానం అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడు చున్న వాదులు అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ నాయకులు. హాజరవుతారాన్ని గొర్రె థామస్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు సాతూరి రాజమోళి గొర్రె థామస్ సాతూరి సదానందం సాతూరి కుమారస్వామి అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ 6 గ్యారంటీల గారడి

### వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు ఉత్తదేనా?

### విజయోత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

### చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎన్నికల హామీలను అమలు చేయాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ప్రభాత వా ర్తవరంగల్ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ప్రజల నమ్మకంతో గద్దెనెక్కి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు..ఆరు గ్యారెంటీల గారడీ మాటలతో ఏడాది ప్రజా పాలన గడిచిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన మాట ఉత్తదేనా అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రశ్నించారు. ప్రజా పాలన ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల హామీలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదన్నారు. గురువారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పేదలు పార్టీ కార్యకర్తలు వందలాది మంది వరంగల్ కలెక్టరేట్ కు భారీ ప్రదర్శనగా వచ్చి ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను చూపెట్టి రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి ఆరు గ్యారెంటీ ల పేరుతో 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అరకొర అమలు చేసి ఇదే గొప్ప ప్రజా పాలన అంటూ ప్రచార ఆర్భాటం చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే రైతులకు కూలీలకు మహిళలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను కౌలు రైతులను గుర్తించి సంవత్సరానికి 15 వేల రూపాయల రైతు భరోసా పంట రుణాలు బీమా నష్టపరిహారం అందించాలని కోరారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్ డిడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ గృహ లక్ష్మి పేరుతో మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని మహిళలకు నెలకు ..2,500 చేయూత పథకం కింద పెన్షన్లు నెలకు 4000 రూపాయిలు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఎన్నో ఆశలు కల్పించిన ప్రభుత్వం పేరుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పి ఆచరణలో 3000 బస్సు సర్వీసులను రద్దు చేశారని ఇదేరా మహిళా సంక్షేమం అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను అమలుకు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ కూడగట్టి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని డిఆర్ఓకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంద రవి నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నాయకుల తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





# ఆర్‌టీసీ అధికారులు సిబ్బంది సేవలు ప్రశంసనీయం

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, డిసెంబరు5 ప్రభాతవార్త :*




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తున్న ఆర్‌టీసీ అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జనగామ డిపోలో నిర్వహించిన కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా పాల్గొని డిపో ఆవరణలో పూలమొక్కను నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుపథకాల్లో భాగంగా మొదటగా మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేసిందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం మహిళా ప్రయాణీకులకు చాలా ఉపయోగకరంగా ఉందని, దీంతో వారికి ప్రయాణ ఖర్చులు ఆదా అవుతుందని, ఆ డబ్బులు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న ఆర్‌టీసీ అధికారులు సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఈ ఉచిత బస్సు పథకం వల్ల మహిళా ప్రయాణీకుల సంఖ్యల అరవైఐదు శాతానికి పెరిగిందని, తద్వారా ఆర్‌టీసీకి అధిక ఆదాయం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ ఎండి ఎస్.స్వాతి, ఏసీపీ పార్థసారథి, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది, డిపో ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్‌మీట్‌లో అదరగొట్టిన జిల్లా బాస్‌లు

**- బౌలింగ్, బ్యాటింగ్ తో ఉత్సాహం నింపిన అధికారులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా ఉన్నతాధికారులు బౌలింగ్, బ్యాటింగ్‌లతో క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. గురువారం జిల్లాకేంద్రంలోని ధర్మకంచ స్టేడియంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈనేపథ్యంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ బౌలింగ్ చేయగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా బ్యాటింగ్‌తో అదరగొట్టారు. అలాగే అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బ్యాటింగ్‌చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బౌలింగ్‌చేయగా డీసీపీ రాజమహేంద్రనాయక్ బ్యాటింగ్‌తో క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ డివిజన్ ఉద్యోగులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

*బచ్చన్నపేట, డిసెంబరు5 ప్రభాతవార్త :*



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మరికొంతమంది ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకులను అక్రమ అరెస్టుకు నిరసనగా జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలకేంద్రంలో జనగామ జిల్లా మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజాస్వామంలో నిరసన తెలుపుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన వారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పి వెంటనే విడుదల చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వద్దేపల్లి ఉపేందర్‌రెడ్డి, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, నాయకులు బొడిగం గోవర్ధన్‌రెడ్డి, గర్నపల్లి మల్లయ్య, మీస శ్రీనివాస్, యాదగిరి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

*దేవరుప్పుల, డిసెంబరు5 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ అంజమ్మ యాదవరెడ్డిల తల్లి కట్ట వెంకటమ్మ ఇటీవల మరణించగా గురువారం జరిగిన దశదిన కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, నాయకులు ఏల సుందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండలపార్టీ సీనియర్‌నాయకులు ఆలకుంట్ల యాదగిరి, ఎర్రంరెడ్డి సంజీవరెడ్డి, యువజన నాయకులు ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఎస్ఐ సోనీగౌడ్‌ను కలిసిన కేజీకెఎస్ జిల్లానాయకులు

*రఘునాథపల్లి, డిసెంబరు5 ప్రభాతవార్త :*

మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కందుకూరి సోనీ గౌడ్‌ను గురువారం కేజీకెఎస్(కల్లుగీత కారినమకసంఘం) జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి వన్నెతెచ్చింది సోనీ గౌడ్ అన్నారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ట్రైనీ ఎస్ఐ సోనీ గౌడ్‌ను ఈసందర్భంగా వారు అభినందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లాఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్, బండపల్లి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యులు బాల్నె భిక్షపతి, బుర్ర లక్ష్మీనారాయణ, బాల్నె రాజయ్య, బస్వగాని మహేందర్, బైరగోని వెంకటయ్య, ఋషిగంపల సమ్మయ్య, వనమైన వెంకటేశ్‌గౌడ్, కుర్ర రాజు, సురుగు రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## కూలీల సంక్షేమం కోసమే ఉపాధి

*బచ్చన్నపేట, డిసెంబరు5 ప్రభాతవార్త :*




కూలీల సంక్షేమంకోసమే ప్రభుత్వం ఉపాధిహామీని ప్రవేశపెట్టి అమలు చేస్తుందని డీఆర్‌పీ బానోతు కమల అన్నారు. గురువారం ఆలీంపూర్ పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతిగౌడ్ అధ్యక్షతన ఉపాధి గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా 2023-24ఏడాదికి సంబంధించి గ్రామానికి మంజూరైన నిధులు రూ.22.42లక్షలకు సంబంధించి 42పనుల వివరాలను ఆమె చదివి వినిపించారు. అదేవిధంగా కూలీల వేతనాలు సక్రమంగా అందాయా లేదా అని గ్రామంలో ఇంటింటా తిరిగి సర్వే నిర్వహించగా పనితీరు బాగానే ఉన్నట్లు కూలీలు వెల్లడించారని అన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. డిమాండ్ ఉన్నా లేకున్నా రాత పూర్వకంగా కూలీల నుంచి వినతులు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో సభలు జరిగాయి. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సామాజిక తనిఖీ గ్రామ రిసోర్స్ పర్సన్స్ గౌతమి, మౌనిక, టీఏ కరుణాకర్, కారోబార్ మురళి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

*రఘునాథపల్లి, డిసెంబరు5 ప్రభాతవార్త :*




లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ కందుల అనిల్‌కుమార్ నిర్వహించగా ముఖ్య అతిథిగా జోన్‌చైర్మన్ కూరెళ్ల ఉపేందర్ పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనేవిధంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి అనునిత్యం సేవ నిరతితో సమాజానికి తమవంతు సహాయ సహకారాన్ని అందిస్తుందని అన్నారు. అవసరార్థులకు సహాయం అందించడంలో ముందు వరుసలో లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఉంటుందన్నారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి కరీంకొండ ప్రదీప్‌కుమార్, ఆరోగ్యకేంద్రం సిబ్బంది డా.కమలహాసన్, పాండరి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, డిసెంబరు5 ప్రభాతవార్త :*

చదువు మధ్యలోనే మానేసిన వారు ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ అనగోని సదానందంగౌడ్ అన్నారు. గురువారం రఘునాథపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ప్రవేశాలకు సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రత్యేక ప్రవేశాలకు ఈనెల 11వరకు గడువు పొడగించిందని తెలిపారు. రెగ్యులర్ కోర్సులకు సమానంగా ఈ ధ్రువపత్రాలు ప్రభుత్వ ఉద్యోగాలకు సమాన అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో ఓపెన్ స్కూల్ ద్వారా చదివిన వారు ఎంతోమంది ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశ ఫీజును మీసేవ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా మాత్రమే చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాలకు 93460 20003 నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కీర్తి రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం

**-సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

*నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య విరుద్ధమైన అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని బిఆర్ఎస్ నాయకుల ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అక్రమ అరెస్టు నిరసిస్తూ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అరెస్టు నరసనగా పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనంతో పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణలు మాట్లాడుతూ ఖబర్దార్ రేవంత్‌రెడ్డి నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నీ అసమర్ధ పాలనపై ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం నీ నియంత పాలనకు నిదర్శనం అన్నారు.



అన్యాయంగా అరెస్టు చేసిన మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుని, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మా నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, ముఖ్య నాయకులు దేవోజు సదానందం, పెండెం వెంకటేశ్వర్లు, రావుల సతీష్, కొడారి రవి, మోటూరి రవి, కడారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన పూలుచేరు రాజేందర్ అనే యువకుడు గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ ఆధ్వర్యంలో మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు కలిసి దహన సంస్కారాల కోసం 8వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల దేవేందర్, నిలిగొండ సూరయ్య, చాపల మధు, పెంతల రాజు, చెవ్వ యాదగిరి, మేడిద లక్ష్మణ్, పెండ్లి రాజేందర్, పెండ్లి ఐలయ్య, గూడ రవీందర్, గూడ రాజు, గూడ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

*నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రతిభ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గిరిగాని సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరుగుతున్నాయని, బస్తా ఒకంటికి రెండు కేజీల పైన తరుగు తీస్తున్నారని, బార్దాస్ ఆలస్యంగా ఇస్తున్నారని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని కాంటా పెట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని రైతుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీఐసి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వినియోగదారుల సంఘం తరుపున రైతుల పక్షాన నిలబడి కొనుగోలు త్వరితగతిన జరిగేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటి మెంబర్ నాగెల్లి సారంగం, జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ, ఎలికట్టి వెంకట్రామ్‌నర్సయ్య, వసంత, సరళ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్‌కు బీఆర్‌టియు సంపూర్ణ మద్దతు

*నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ కార్యక్రమానికి బీఆర్‌టియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆటో డ్రైవర్‌కి 10000 రూపాయలు ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి మాట తప్పారని మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవరన్నను ఆదుకుంటామని చెప్పిన మాట తప్పిందని రెక్క ఆడితే డొక్క నిండని ఆటో డ్రైవర్లకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రేవంత్ సర్కార్ నిర్ణయాలు ఉన్నాయని ఉపాధి లేక ఫైనాన్స్‌తో ఆటోలు తీసుకొని జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలను 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## 12న చలో అసెంబ్లీ ముట్టడి జయప్రదం చేయండి

*నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గొల్ల కరుములకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ హామీని తక్షణమే హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12న ఛలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జీఎంపీఎస్ రాష్ట్ర సహకార కార్యదర్శి బొల్లం అశోక్, గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజా సంఘాల భవనంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నగరబోయిన సారంగం అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామి ఇచ్చి ముఖం చాటేసిందని ఎద్దేవ చేశారు. ఎన్నికల సందర్భంలో గొల్లకురుముల ఓట్లను ఉపయోగించేకోవడం కోసమేనా మీ హామి అని మండిపడ్డారు. ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జల్ల మల్లయ్య, కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు మైల రాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో 22వ మహాన్నదాన దివ్యపడిపూజ

*నర్సంపేట, డిసెంబర్ 5. ప్రభాతవార్త*



పట్టణంలోని స్థానిక అయ్యప్ప దేవాలయంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 22వ మహాన్నదాన ప్రసాద మహోత్సవం దివ్యపడిపూజ కార్యక్రమం, పుష్పాభిషేకం, మహాకనకాభిషేక కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మహాన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, పుష్పాభిషేక దాత యశ్వంత్, మల్యాల అనసూర్య, మల్యాల రాజు లత, మల్యాల ప్రవీణ్, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ప్రభుత్వమే ఆదుకోవాలి

*నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



ప్రైవేటు కళాశాలలో విద్యను అభ్యాసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసెంబర్ 9న ప్రైవేటు కళాశాలలో అణగారిన విద్యార్థుల ఆవేదన రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రైవేటు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రియంబర్స్మెంట్, బోధన రుసుము విడుదల కాకపోవడంతో అణగారిన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు, ప్రజాపాలనలో ఒక సంవత్సరం పాటు మొత్తంగా మూడేళ్లుగా ప్రైవేటు కళాశాలలో విద్యను అభ్యసిఉత్తన్న విద్యార్థులు నిరీక్షణకు గురి అవుతున్నారన్నారు. మూడేళ్లుగా ప్రభుత్వాలు ఫీజు రియంబర్మెంట్ పైననే ఆధారపడి ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు విద్యార్థులకు ఉచిత విద్య బోధన చేస్తున్నాయన్నారు. ఇందుకు గాను బోధనకు అయ్యే ఖర్చులన్ని యాజమాన్యాలే భరిస్తున్నాయి. గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ఫీజు రియంబర్మెంట్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి ప్రణయ్‌దీప్, బొట్ల నరేష్, గడ్డమీది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

*దుగ్గొండి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనర్సింహ జన్మదినోత్సవం సందర్భంగా మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మొక్కలు నాటి కాపాడుకునే భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, భరత్‌కుమార్, శ్రీనివాస్, పిహెచ్ఎన్ మనోజ, యూడీసీ రవీందర్, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు జ్యోతి, ఎల్టి స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశాలు సునిత, సరళ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి పార్టీ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షలు

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 5 ,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు సాధనకై డిఎస్పీ పార్టీ అధినాయకులు విశ్వరాజన్ మహారాజ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కండే.రవి, నాయకులు శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:*

ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా అటవీ అధికారుల పర్యవేక్షణలో భాగంగా జిల్లాపరిషత్ జంగేడు పాఠశాలలో " వ్యాసరచన మరియు ఉపన్యాసపోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటిలలో విజేతలు అయిన వారికి వ్యాసరచన పోటీలలో వారికి కే అజయ్ మొదటి బహుమానం, సాయి తేజ రెండవ బహుమతి, మహేష్ తృతీయ బహుమతి ,ఉపన్యాస పోటీలలో ఐశ్వర్య కు మొదటి బహుమతి, సాయి ప్రసన్నకు రెండో బహుమతి, నితిన్ కు మూడో బహుమతులను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు విద్యార్థులకు మరియు గైడ్ టీచర్ అపర్ణ గారికి మరియు సహాయ సహకారాలు అందించిన జంగేడు ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ అశోక్ , సదానందం గారికి మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం కు అభినందనలను తెలియచేశారు.

## సెంట్రల్ లైటింగ్ లతో మెరవనున్న మండల కేంద్రాలు.

*చిట్యాల, డిసెంబర్ 5 ప్రభాతవార్త :*



నియోజకవర్గంలోని మండల కేంద్రాలు సెంట్రల్ లైటింగ్ లతో మెరువనున్నా యి. కేవలం జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలలో కనిపించే సెంట్రల్ లైటింగ్ లు ఇక మండల కేంద్రాలలో మెరువనున్నా యి. ప్రజా పాలన ఏడాది గడిచిన సందర్భంగా జరుగుతున్న విజయోత్స వాలలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిట్యాల, టేకుమట్ల మండలాల మధ్యగల డబుల్ రోడ్డు లలో ఉన్న లో లెవెల్ కల్వర్టుల ను హై లెవెల్ కల్వర్టులుగా నిర్మించేందుకు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం ఆవరణ లో సెంట్రల్ లైటింగ్ నిర్మించనున్నట్లు చెప్పారు. అలాగే నియోజకవర్గంలోని చిట్యాల, టేకుమట్ల, రేగొండ, ఘన్ పూర్, గోరి కొత్తపల్లి మొగుళ్లపల్లి మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మండల కేంద్రాలలో ఇండ్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సెంట్రల్ లైటింగ్ లను ఏర్పాటు చేస్తామ న్నారు. ఇందుకోసం రూ 5 కోట్ల నిధుల మంజూరి కోసం ప్రతిపాదనలు పంపినట్టు పేర్కొన్నారు. మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు. నిర్ణయం తీసుకోవడాన్ని ఆయా మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళ బీసీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### అన్నంలో పురుగులు వస్తున్నాయని

### ఎమ్మెల్యేకు విద్యార్థుల ఫిర్యాదు

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 5, ప్రభాత వార్త :*



గురువారం రాత్రి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న బీసీ హాస్టల్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నంలో పురుగులు వస్తున్నాయని పలువురు విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే హాస్టల్ వార్డెన్ కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హాస్టల్ వచ్చిన సమయంలో వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో సీరియస్ అయ్యారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎమ్మెల్యే జీఎస్సా ర్ ఈడబ్ల్యూఐడిసి ఏఈ జీవన్ కు ఫోన్ చేసి రేపు ఉదయమే హాస్టల్ ను విజిట్ చేసి విద్యార్థులకు అవసమైన అన్ని సదుపాయాల ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. భూపాలపల్లి నుండి కాటారం మండలంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలకు ప్రయాణం చేయాలంటే సమయానికి బస్సులు రావడం లేదని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి సమయానికి బస్సులు నడపాలని సూచించారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధిలో ముందుండాలి

*చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



వంటింటికే పరిమితం కాకుండా మహిళలు మహిళలు ఆర్థికాభివృద్ధిలో ముందుండాలని సెర్పు కోఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా సాధికారత దినోత్స వాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేటలో వేడుకలు నిర్వహించారు. స్థానిక సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం మెక్కెర ఈశ్వర్ అధ్యక్షతన సమావేశానికి సెర్ప్ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే చెన్నారావుపేట మండలానికి తగిన గుర్తింపు ఉందన్నారు. మహిళలకు రుణాల పంపిణి సకాలంలో అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కేవలం రుణాల పంపిణి కాకుండా మహిళలను చైతన్యవంతం చేస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇలానే రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. కాగా విజయాలకు గుర్తుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న ట్రోపిని స్థానిక సిబ్బంది మహిళలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి మృతి పట్ల విద్యార్థుల మౌనం

*చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జక్కుల జగదీశ్వర్(53) అనే ఉపాధ్యాయుడు మృతి పట్ల గురువారం స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ గత 25 సంవత్సరాలుగా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలను అందించారు. ఆయన నిస్వార్ధపరుడుగా పాఠశాలలో ఎంతో చలాకీగా మాట్లాడేవాడని అన్నారు. అనంతరం తెలుగు మాస్టర్ వీరాచారి జగదీష్‌పై రాసిన కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అండం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## నా గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 5, ప్రభాత వార్త:*



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని యూత్ కాంగ్రెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అన్నారు. బుధవారం వెలువడిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బట్టు కరుణాకర్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో నూతన అధ్యక్షుడు బట్ట కరుణాకర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి ఆరుగురు బరిలోనిలో నిలువగా, జిల్లాలోని యూత్ కాంగ్రెస్ నాయకులు 50 రోజులపాటు కష్టపడి తనను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. తన ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, రాజు, నాగరాజు, మహిళ నాయకులు మాలతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన

### కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



ప్రభుత్వ అసమర్ధత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజాపాలన అని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఉద్యమకారులకు కేసులు కొత్తకాదని కాంగ్రెస్ నాయాకులను హెచ్చరిచారు. బేషరతుగా హరీష్ రావు కౌశిక్ రెడ్డీ ని విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## కంపు కొడుతున్న ఒకటో వార్డు

### అసంపూర్తిగా డ్రైనేజీ పనులు

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు సెగ్గంపల్లి మూలమలుపు నుండి జంగేడు కు వెళ్లే డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉండడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం జంగేడులో డబల్ రోడ్డు విస్తరణ పనులు ముగిసిన సైడ్ డ్రైనేజీ పనులు ముందుకు కదలడం లేదని అక్కడక్కడ డ్రైనేజీ పనులు చేసి మూలమలుపుల వద్ద ఆపేసారని దీంతో డ్రైనేజీ దుర్గంధం వెదజల్లుతూ ఇబ్బందులు పాలవుతున్నామని దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి త్వరగా డ్రైనేజీ పనులు చేయాలని కోరుకుంటున్నారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్5,(ప్రభాతవార్త): మండలంలోని పర్వతగిరి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి సందర్శించి ఉపాధ్యాయులు అందించిన స్టడీ మెటీరియల్‌ను పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్టడీ



మెటీరియల్ అందజేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విషయాల వారిగా ప్రతిరోజు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను గ్రూపులుగా విభజించి ప్రతి చాప్టర్‌లో పట్టు సాధించే విధంగా సాధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు రవి, రవికుమార్, పెరుమయ్య, శ్రీనివాసులు, ప్రభాకర్, నాగవర్ధన్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్5,(ప్రభాతవార్త): విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం స్థానిక జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ కాలేజ్‌లో ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.బలరాంనాయక్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ పాలేరు జెఎన్‌టియుహెచ్ కళాశాలకు ఏ విధంగా నిధులు సమకూర్చారో అదేవిధంగా మహబూబాబాద్ జెఎన్‌టియుహెచ్ కళాశాలకు నిధులు, స్థలం, మౌళిక సదుపాయాల కొరకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుహెచ్ నోడల్ ఆఫీసర్, ప్రొఫెసర్ అరుణకుమారి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## తండ్రి జ్ఞాపకార్థం బలాసదనంలో దుప్పట్ల పంపిణీ

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్,డిసెంబర్5,(ప్రభాతవార్త):



తన తండ్రి జ్ఞాపకార్థం 10వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక బాల సదనంలోని అనాథ పిల్లలకు, బాలకార్మికులకు, నిరాధరణకు గురైన పిల్లలకు గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ అనేకమంది పేదలకు, అనాథలకు సేవలందించి ఎందరికో ఆదర్శంగా నిలిచాడని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నానని అన్నారు. బాలసదనం సూపరింటెండెంట్ కృష్ణవేణి, మోహన్‌నాయక్, సునిల్, ప్రియాంక, సూపర్‌వైజర్ రాజుకుమార్, శ్రీకాంత్, దిలీప్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,డిసెంబర్5,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా ఇంచార్జ్ బండి సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్, 5కె రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. క్రీడలు మానసోల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని, శారీరక ధృఢత్వంతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, సాంస్కృతి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానించిన ఎమ్మెల్యే

బయ్యారం,డిసెంబర్5,(ప్రభాతవార్త):



బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులను గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువాతో సత్కరించారు. బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు మండా నాగరాజును సత్కరించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనా యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు తమ గెలుపు కోసం కృషిచేసిన సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిని సన్మానించారు. సొసైటి డైరెక్టర్ శ్రీనివాస్, చెరుకుపల్లి నర్సయ్య, వీరస్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్‌రెడ్డి బ్రష్టు పట్టిస్తున్నాడు

**-అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం**

**-సంవత్సర కాలంలో అభివృద్ధి చేస్తే ప్రజలే బ్రహ్మరథం పట్టేవారు**

**-బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, అరెస్టులు కొత్తకాదు**

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**

మహబూబాబాద్,డిసెంబర్5,(ప్రభాతవార్త): కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్‌రెడ్డి బ్రష్టు పట్టిస్తున్నాడని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలస వచ్చిన రేవంత్‌రెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై జరుగుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విజయోత్సవాల్లో ప్రజలు పాల్గొనడంలేదని అన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తే ప్రజలే బ్రహ్మరథం పట్టేవారని కాని నేడు ప్రతి ప్రాంతంలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అనామకమైన ధరఖాస్తులతో సీనియర్ నాయకులైన హరీష్‌రావును అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నా ఫోన్‌ను



కూడా టాప్ చేశారని పోలీస్‌లకు ఫిర్యాదు చేస్తామంటే వినకుండా తిరిగి కేసులు చేయడం ఎంటని ప్రశ్నించారు. పరామర్శలకు కూడా వెళ్లనీయకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాదర్బార్ నిర్వహిస్తానని ఇప్పుడు సొంత ఇంటిల్లో ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్లలో ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఫ్యాక్టరీల కోసం పేదల రైతుల భూములను లాక్కొవాలని చూశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులను చిత్రహింసలకు గురిచేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు ఉద్యమాలు, అరెస్టులు కొత్తేమి కాదన్నారు. రాష్ట్ర లోగోను మార్చడం ఎంతవరకు సమంజసం అన్నారు. బిఆర్ఎస్ హాయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఏర్పాట్లు ఆ స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం అత్యంత దురదృష్టకరం అన్నారు. గత పదేండ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతి గ్రామగ్రామాన నిర్మించుకున్నామని గుర్తుచేశారు. తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఘాటుగా విమర్శించారు. ఆద్రుల తొత్తుగా వ్యవహరిస్తూ తెలంగాణ పవిత్రతను చెడగొట్టే కుట్రలు చేస్తున్నారని అన్నారు. పదేండ్ల తెలంగాణ ప్రగతిని చెరిపేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తప్పించుకోవాలని చూస్తే తన్ని తరిమైనా తమ హక్కులు సాధించుకునే శక్తి తెలంగాణ ప్రజలకు ఉందన్నారు. సమైక్యాంధ్రుల కభంధ హస్తాల్లో తెలంగాణను పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఎన్నికల ముందు వందరోజుల్లోనే హామిలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. రైతు పండించిన పంటకు క్వింటాకు రూ.500బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక కేవలం సన్నరకం ధాన్యానికే చెల్లిస్తామనడం రైతులను నట్టెట ముంచినట్టే అన్నారు. అనతికాలంలోనే తన కుటుంబ అవసరాల కోసం కాంగ్రెస్ నాయకులను పాతాళానికి తొసెస్తున్నాడని అన్నారు. విజయోత్సవాలకు అని పిలిచి అక్రమంగా అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని లేని యెడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, మంగలపల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న, రవికుమార్, తేళ్ల శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

మరిపెడ,డిసెంబర్5,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించనున్న సిఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ, ఎంఈవో అనితదేవిలు అన్నారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని ఈ నెల 7,8 తేదీల్లో కబడ్డి, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలో 10,11,12తేదీల్లో క్రీడలు నిర్వహిస్తారన్నారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, రమాదేవి, శ్రీకాంత్, రవీందర్, రవి, శ్రీహరి, స్వప్న, శ్రీలత, జ్యోతి, రాంబాబు, శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి పంట'సన్నాలకూ బోనస్

**రైతులకు సంక్రాంతి కానుక**

**రైతు భరోసా**

**త్వరలో రూ.2లక్షలపై ఉన్న**

**రైతులకు రుణమాఫీ**



నెల్లికుదురు,డిసెంబర్ 4, ప్రభాతవార్త

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట సన్నాలు పండిస్తే రూ.5వందలు బోనస్ ఇస్తామన్నా మాటకు ఎక్కువ మంది రైతులు సన్నాలను పండించడం హర్షనీయమని,ఈ క్రమంలో రైతులకు మద్దతు ధరతోపాటు బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుండటంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండటం సంతోషాన్ని కలిగిస్తుందని,వచ్చే పంట యాసంగికి కూడ ప్రభుత్వం సన్నాలకు బోనస్‌ను అందించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిడి పద్మ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీటవేస్తుందన్నారు.వచ్చే నూతన సంవత్సరం సంక్రాంతి పండుగకు రైతులకు రైతు భరోసాను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ఇదియే కాకుండా రుణమాఫీలో మిగిలిన రైతులు రూ.2లక్షలకు పైగా బ్యాంక్‌లకు అప్పుఉన్న రైతులకు రుణమాఫీ అందించడానికి వ్యవసాయ శాఖచే షెడ్యూల్ ప్రకటించనుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కేవలం మానుకోట నియోజకవర్గంలోనే సంవత్సర కాలంలో మహిళల కోసం 74లక్షల మంది ఉచితంగా ప్రయాణం చేయగా టికెట్ డబ్బులను 32కోట్లను ఆర్‌టిసికి చెల్లించిందన్నారు.అదే విధంగా ఉచితగ్యాస్,2వందల యూనిట్ల విద్యుత్‌కు సంబంధించిన బిల్లులను ప్రజల పక్షాన ప్రభుత్వం చెల్లించిందని,ప్రభుత్వం చేపడుతూ, అమలు చేస్తున్నా సంక్షేమపథకాలన్నింటిని పార్టీ నాయకులు,కార్యకర్తలు గడపగడపకు ప్రచారం చేయలని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తానికి మొత్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీశ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలుచేసిపోతే సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భటివిక్రమార్క నేతృత్వంలో అప్పులను చెల్లిస్తూ,నాడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడోస్తాయే తెలియని పరిస్థితి నుండి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా 1వ తారీఖునే జీతాలు చెల్లించడంతో నేడు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోడిచింతల రాజు,ఏఓ యాస్మీన్,పిఆర్‌డిఈ రాజశేఖర్,ఐటిడిఏ ఏఈ పుల్లయ్య,ఐసిడిఎస్ అధికారి,నెల్లికుదురు పంచాయతీ కార్యదర్శి రాజేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,జిలుకర యాలాద్రీ,పులి వెంకన్న,నలుగు హన్మంతు,వెన్నం క్రాంతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, జంగ వంశీ,పెరుమాండ్ల మల్లేషం ,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాస్కర్ నాయక్, రత్తిరాం తండ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనునాయక్‌ల తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేల దినోత్సవం

నెల్లికుదురు,డిసెంబర్ 5, ప్రభాతవార్త



ప్రపంచ నేల దినోత్సవం డిసెంబర్ 5ను పురస్కరించుకుని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ... ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులకు నేలల సంరక్షణ చర్యలు,నేలల ప్రాముఖ్యత,మట్టి నమూనా సేకరణ,మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించామని,వరిలో పంటలో అవశేషాలైన వరికొయ్యలను కాల్చడంతో పర్యావరణానికి ముప్పువాటిల్లుతుందని,కొయ్యలను కాల్చకుండా,కుళ్ళింపచేయడం ద్వార భూమి సారవంతమౌతుందని క్షేత్రస్థాయిలో రైతులకు అర్థమయ్యేరీతిలో వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు వల్లంల ప్రవీణ్,అర్ చందన ,ప్రతిభ,రవి,మణికంఠలతోపాటు రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఇనుగుర్తి,డిసెంబర్ 5,ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో పోలోజు కమలమ్మ గుండెపోటుతో బుధవారం మృతి చెందగా,విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళినాయక్ గురువారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,మృతురాలు కుమారులు హయగ్రీవచారీ,దివాకర చారీలను పలకరించి సానుభూతి వ్యక్తం చేయడంతోపాటు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి,అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు బైరు అశోక్,గుండ్ల నర్సయ్య,పోలోజు వెంకన్న,వర్దోలు మల్లయ్య,గుర్రం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్‌కు రాము ఎంపిక

ఇనుగుర్తి,డిసెంబర్ 5,ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కొట్టం రాము జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైయ్యారు.ఈ విభాగంలో ఎన్నికలు నిర్వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాముకు 943 ఓట్లతో గెలుపొందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ బలోపేతం కోసం ఆహర్నిషలు కృషి చేస్తామన్నారు.నాగెలుపుకు సహకరించిన డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,ఎమ్మెల్యే మురళినాయక్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యప్పరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్‌లతోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల అన్నం నీళ్లకూరలు

**తనిఖీ అధికారులకు విద్యార్థుల మొర**

**మెస్ కాంట్రాక్టర్‌కు మెమోజారీ..!**

ఇనుగుర్తి,డిసెంబర్ 5,ప్రభాతవార్త



పురుగుల అన్నం నీళ్ల కూరలు వండిపెడ్తున్నారని తనిఖీకి వచ్చిన అధికారులకు విద్యార్థుల తెలిపిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో గురువారం జిల్లా క్వాలిటీ కంట్రోలరు శంకరయ్య,జిల్లా సివిల్‌సప్లై అధికారి కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.వంట గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న భోజనం సదుపాయాలను గురించి విద్యార్థులతో మాట్లాడిన అధికారికి విస్తుపోయే నిజాలు తెలిపారు.కళాశాలలో పురుగుల అన్నం నీళ్ల కూరలు పెడ్తున్నారని,పెట్టె అన్నానికి సమయపాలన లేదని,వారం రోజులుగా మినరల్ వాటర్ బదులుగా బోరువాటర్ ఇస్తున్నారని ఇలా పలు సమస్యలను అధికారులకు తెలిపారు.కాగ విద్యార్థుల ఆరోపన మేరకు జోనల్ అధికారి స్వరూపారాణి,మెస్ కాంట్రాక్టర్ మురళికి మెమో జారీ చేసి వివరణ కోరారు.ఈ సందర్భంగా తనిఖీ అధికారులు మాట్లాడుతూ...పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందివ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి ఆకుల రవి,ప్రిన్సిపాల్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా వికలాంగుల దినోత్సవం

నర్సింహులపేట,డిసెంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో గురువారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ...దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలని,ప్రభుత్వం వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక రకాల వసతులు కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఐటి కోఆర్డీనేటరన ఏకాంబరం,పాఠశాల ఇంచార్జీ ఎచ్ఎం వెంకటరెడ్డి,ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పూర్ణచందర్,కృష్ణ,శ్రీనివాస్,విష్ణువర్ధన్‌రెడ్డి,శ్రీను,ఎంఆర్‌పి సిబ్బంది లక్ష్మి,నరహరి,రవి,వీరన్న,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగినలారీని ఢీకొని డ్రైవర్ మృతి....?

నెల్లికుదురు(దంతాలపల్లి),డిసెంబర్ 5, ప్రభాతవార్త



వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై తెల్లవారు ఝూమున హర్యానా నుండి విజయవాడకు వెళ్తున్న బాస్మతి బియ్యంలోడు లారీ నెం ఏపి39యుబి2169ను డ్రైవింగ్ చేస్తున్న ఎస్‌కె సాకీర్ అతివేగంతో,అజాగ్రత్తగా నడుపుతూ బీరిశెట్టిగూడెం గ్రామంలో రోడ్డు పక్కన ఆగిఉన్న మరోలారీని టిఎస్03యుబి6789ని వెనుకనుండి బలంగా ఢీకొట్టడంతో,సాకీర్ నడుపుతున్న లారీలో నిద్రిస్తున్న మరో తోటి డ్రైవర్ ఇర్ఫాన్‌కు తీవ్రగా యాలు అయ్యాయి,కాగ స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్సు లో డ్రైవర్ మృతి చెందాడు.మృతుడు ఎస్‌కె ఇర్ఫాన్ (23) సింగారం గ్రామం,హర్యానా రాష్ట్రంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుని సహోదరుడు జప్పూ హర్యానా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నర్సింహులపేట,డిసెంబర్ 5, ప్రభాతవార్త

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ రామ్మోహన్‌రావు అన్నారు.గురువారం మండలంలోని అమీర్యాతండా పాఠశాల ఉపాధ్యాయుడు విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉపాధ్యాయుని ఒక్కరోజు వేతనం కోత విధించడంతోపాటు సంజాయిషీ ఇవ్వాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు.

## గ్రామ,మండల స్థాయిలో సిఎం కప్ నిర్వహణ

చిన్నగూడూరు,డిసెంబర్ 5,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, మండలస్థాయిలో సిఎం కప్ నిర్వహిస్తుందని మండల అభివృద్ధి అధికారి రామారావు, తహశీల్దారు మహబూబ్అలీలు తెలిపారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉత్సాహవంతులైన వారు సిఎం కప్ క్రీడల కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. డిసెంబర్ 7,8తేదీల్లో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకరులు ఈ నెల 16నుండి 21వరకు జిల్లాస్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై యూనస్సీ, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజలు అర్థం చేసుకోవాలి

*గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

రాష్ట్రంలో యేడాది క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆ లక్ష్యంతోనే ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేల కోట్ల ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలను ఆనందంగా అనుభవిస్తున్న పేద మధ్య తరగతి ప్రజలు ఆ సంక్షేమ ఫలాల గురించి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. మాకెందుకులే అన్నీ ప్రభుత్వమే భరిస్తున్నదన్న చులకన భావనతో ప్రజలు ఉన్నారని, వారికి సంక్షేమ పథకాల అమలు కొరకు ప్రభుత్వం చేస్తున్న కృషి తద్వారా వారు పొందుతున్న లబ్ధి గురించి వారికి అవగాహన కలిగించాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ యేడాది పాలనలో ఒక మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోనే చూస్తే రూ.100 కోట్లకు పైగా రైతు రుణమాఫీ జరిగిందని, మహాలక్ష్మి పథకం కింద 74 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసి రూ.32 కోట్లు ఆదా చేసుకున్నారని, ఆర్టీసి ఆక్యుపెన్సీ పెరిగి గత సంవత్సరం వరకు నష్టాల్లో నడిచిన మహబూబాబాద్ డిపో ఇప్పుడు రూ.2.87 కోట్ల లాభాల్లో నడుస్తున్నదన్నారు. ఈ డిపో పరిధిలో నూతనంగా మరో 15 బస్సులు కేటాయించేందుకు రవాణాశాఖ మంత్రి హామీ ఇచ్చారన్నారు. గృహజ్యోతిలో 84630 గృహాలకు ఉచిత విద్యుత్ అందివ్వగా రూ.8.65 కోట్లు వినియోగదారులు సబ్సిడీగా పొందారన్నారు. ఇక 116319 గ్యాస్ కనెక్షన్స్‌కు రూ.7.39 కోట్లు సబ్సిడీ రూపంలో మహిళలు లబ్ది పొందారన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల ద్వారా పేద విద్యార్థులకు



కార్పోరేట్ స్థాయిలో విద్యనందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, గతంలో ఎన్నడు లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగిందని, వారానికి ఆరు రోజులు మటన్, చికెన్‌లతో నాణ్యమైన ఆహారం తీసుకుంటున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో విద్యాధికారులు పోటీతత్వంగా తీసుకొని ఎస్ఎస్‌సిలో నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. విజయోత్సవ సభలో మండలంలో ఈ యేడాది కాలంగా ప్రజలకు ఒనగూరిన లబ్ధి గురించి శాఖా పరంగా సమీక్షించిన ఎమ్మెల్యే ఆ వివరాలను అధికారులతో చెప్పించారు. విద్యుత్ ఎడి కవిత, ఎఓ అబ్దుల్‌మాలిక్, పిఆర్, ఐటిడిఎ ఎఇలు అఖిల్, శోభన్, ఎమ్మీఓ రవికుమార్, వైద్యాధికారి రాంబాబు, మానుకోట ఆర్టీసి డిఎం శివప్రసాద్‌లు తమ శాఖల ప్రగతిని తెలిపారు. మండలంలో 3861 మంది రైతులకు రూ.24.50 కోట్ల పంట రుణమాఫీ జరిగిందని, 6420 గృహాల విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు అమలైందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 23 మందికి కళ్యాణలక్ష్మి ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసారు. విజయోత్సవ సభలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ స్వేత, ఎంపిఓ సత్యనారాయణ, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ప్రీప్రైమరీ స్కూల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మండలంలోని గూడూరు, గోవిందాపురం గ్రామాల్లోని అంగ న్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలను మహ బూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల తల్లి దండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. గోవిందాపురంలో రెండు కేంద్రాలు, గూడూరులోని ప్రైమరీస్కూల్ కాంపౌండ్‌లో ఉన్న ఒక కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ ప్రీప్రైమరీ స్కూల్స్‌కు చెందిన 50 మంది పిల్లలకు జారీ చేసిన యూనిఫామ్స్‌ను ఎమ్మెల్యే మురళీనాయక్ అందజేసారు. ఆయా కార్యక్రమాల్లో సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, కాంగ్రెస్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, వాంకుడోతు కొమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, చంటి స్వామి, తహసిల్దార్ స్వేత, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపిఓ సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

*కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలన్నీ తమ ప్రజాపాలనలో నెరవేర్చాలని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్ చేసారు. మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు అధికారం కోసం ప్రజలకు హామీలివ్వడం ఆ తర్వాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారుతుందన్నారు. చేయూత పెన్షన్ల మొత్తం పెంచాలని, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీలు అమలు చేసేంతవరకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చూర్ణ ఉప్పలయ్య, దూడపాక మల్లయ్య, దాసరి వెంకన్న, వల్లూరి శ్రీకాంత్, ఒకూతాటి నరసయ్య, దూడపాక ఉప్పలయ్య, మదూరి సత్యనారాయణ, దాసరి సమ్మయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై దాడులు బాధాకరం

*కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

తమకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులపైనే విద్యార్థులు దాడులకు పాల్పడడం, వారి మరణాలకు కారకులు కావడం దురదృష్టకరమని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య, మండల అధ్యక్షుడు గుండు సురేందర్‌లు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటి పాఠశాల ఉపాధ్యాయుడు ఏజాషు అహ్మద్‌పై విద్యార్థులు దాడికి పాల్పడి ఆయన మృతికి కారకులవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈమేరకు కేసముద్రం విలేజి ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రతినిధులతో పాటు ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నినదించారు.

## సెక్యూరిటీ గార్డులకు యూనిఫామ్ పంపిణి

*కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు గురువారం యూనిఫాంతో పాటు వాకీటాకీలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి చేతుల మీదుగా విటిని సెక్యూరిటీ గార్డులకు అందజేసారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సిహెచ్ వసంతరావు, ఎండి అయూబ్‌ఖాన్, యాదగిరి, రాము, మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, డిఎంఓ ఆర్ వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, రాజు పాల్గొన్నారు.



## హమాలీల కూలీరేట్లను పెంచి, రైస్ మిల్లులలో ప్లాస్టిక్ నిషేధించాలి

*కొత్తగూడ డిసెంబర్ 5 ప్రభాత వార్త :*




మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు యు (న్యూ) అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో పో గుళ్లపల్లిలోని సొసైటీ సెంటర్ మరియు కొత్తగూడ సెంటర్లలో పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో కార్మికులతో జనరల్ బాడీ నిర్వహించామని అన్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం మాట్లాడుతూ ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయాయన్ని, దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి.ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మిక హక్కులను హరించే విధానము. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, 50 సంవత్సరములు నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగిందన్నారు.మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు జూల రాజు, మాడిపెద్ది శ్రీను, మామిడి శ్రీను, ఈగం రవి, కొర్ర కిషన్, ఇరుప సారంగపాణి, నారా బోయిన రామన్న ఆవుల వెంకన్న మాదాస్ అశోక్ వల్లపు వెంకన్న సానబోయిన శీను నర్ర నాగరాజు దిండి కుమార్, సింగన బోయిన లింగయ్య, నక్క బిక్షం, సింగన బోయిన సతీష్, గట్టి సతీష్, ఆగబోయిన మునీందర్, సుక్క వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ

*గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయంలో గురువారం అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి మురళీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రాంగణాన్ని, స్టోర్‌రూమ్స్, డార్మెటరీ పరిసరాలను పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేసారు, ఆరోగ్య శిబిరం నిర్వహణ వివరాలను వైద్యాధికారి యమునను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 430 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి అందులో 74 మంది వివిధ రకాల స్వల్ప జబ్బులతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని వైద్యాధికారిణి తెలిపారు. జ్వరం బారిన పడిన ఇద్దరు విద్యార్థులకు డెంగీ, మలేరియా టెస్టులు నిర్వహించి వారికి మందులు అందజేయడం జరిగిందన్నారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి విజయ్‌కుమార్, ఎస్‌యుఓ శ్రీనివాస్, సిసి రామకృష్ణ, వైద్యాధికారులు శ్రీమన్నారాయణ, హెచ్ఇఓ లోక్యా, హెచ్ఎస్ గణేష్, హెచ్ఎ సర్దార్‌బాబు, హిమాకర్, సరోజన, భవాని పాల్గొన్నారు.

## కళాశాలను సందర్శించిన డిఐఇఓ

*గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మహబూబాబాద్ డిఐఇఓ మదార్‌గౌడ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వచ్చే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధ్యాపక సిబ్బందిని ఆయన కోరారు. మూడు మాసాల కార్యాచరణను రూపొందించి విద్యార్థులు ఉత్తీర్ణులయ్యే విధంగా చూడాలన్నారు. ‾ పరుశురాములు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సెంటర్ లైటింగ్‌ను విస్మరించిన కాంట్రాక్టర్లు

*గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

గూడూరులో ఏర్పాటు చేసిన సెంటర్‌లైటింగ్ సిస్టంను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన గూడూరు మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసిన ఎన్‌హెచ్ కాంట్రాక్టర్లు మూడేళ్లుగా వాటిని వెలిగించడం విస్మరించారని, గూడూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు తన స్వంత డబ్బు రూ.1.5 లక్షలు వెచ్చించి సెంటర్ లైటింగ్‌ను ఉపయోగంలోకి తెచ్చేందుకు కృషి చేసాడని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. సెంటర్ లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే స్విచ్ వేసి లాంఛనంగా ప్రారంభించారు. కవిత, తహసిల్దార్ స్వేత, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపిఓ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, కొమ్మాలు, వెంకటేశ్వర్లు, శ్రీపాల్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల బాధ్యులను సన్మానించిన మదర్స్‌లాండ్ పాఠశాల చైర్మన్

*నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



పట్టణంలోని మదర్స్ లాండ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్భంగా పాఠశాల చైర్మన్ పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల బాధ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నర్సంపేట స్వచ్ఛంద సంస్థల బాధ్యుల కృషి అమోఘమని అన్నారు. మహిళలను స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, సింగిల్ యూజ్, ప్లాస్టిక్‌పై అవగాహన, బాలల అక్రమ రవాణాలను అరికట్టడం, గ్రంధాలయాలను ఏర్పాటు చేయడం, పిల్లలకు గ్రహణ మొర్రికి ఉచితంగా ట్రీట్మెంట్, ఇప్పించడం, లాంటి కార్యక్రమాలు ఈ యొక్క సంస్థల బాధ్యులు నిర్వహించడం అనిర్వచనీయమైనదని స్కూల్ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గిరగాని సుదర్శన్, బెజ్జంకి ప్రభాకర్, డేవిడ్, మైస వసంత, ఎర్రబోయిన రాజశేఖర్, కాసుల రవికుమార్‌లు పాల్గొన్నారు.

## క్రీడాపోటీలు ఉల్లాసాన్ని కలిసిగిస్తాయి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, డిసెంబరు5 ప్రభాతవార్త :*



ప్రతినిత్యం ఉద్యోగ బాధ్యతల్లో నిమ్నగమై ఉన్నవారికి క్రీడాపోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా స్పోర్ట్స్ మీట్‌ను జిల్లాకేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా పాల్గొని మీడియా, రెవెన్యూ బృందాల మధ్య నిర్వహించే క్రికెట్ పోటీని టాస్‌వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లా అధికారులకు, మీడియా, పోలీసు, రెవెన్యూశాఖల బృందాల మధ్య ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల నిర్వహణవల్ల వివిధ విభాగాల మధ్య స్నేహాభావం పెంపొందుతుందని అన్నారు. ప్రతినిత్యం ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్నవారికి ఈక్రీడా పోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. క్రికెట్‌లో రెవెన్యూశాఖ బృందం గెలుపొందగా, రన్నరప్‌గా పోలీసుశాఖ బృందం నిలిచారు. అదేవిధంగా క్యారమ్స్‌లో పి.అరుణ గెలుపొందగా, రన్నరప్‌గా పి.శృతి, మ్యూజికల్ చైర్‌లో ఎం.రజిత గెలువగా, రన్నరప్‌గా పి.అరుణ, లెమన్ అండ్ స్పూన్‌లో సిహెచ్.ఆరోగ్యమేరీ గెలుపొందగా పి.శృతి రన్నరప్‌గా నిలిచారు. బ్యాడ్మింటన్‌లో డి.విక్రమ్ గెలుపొందగా రన్నరప్‌గా రామారావు నాయక్ నిలిచారు. కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, డీవైఎస్ఓ వెంకట్‌రెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏడెల్లి శ్రావణ్

*తరిగొప్పుల, డిసెంబరు5 ప్రభాతవార్త :*



జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన ఆన్‌లైనన ఓటు ద్వార అత్యధికంగా ఓట్లు నమోదు కాగా, ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌ను ప్రకటించారు. ఈసందర్భంగా ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి యువతను కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకలా ఉండేలా ప్రోత్సహిస్తారని అన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రతిపాదనలు అందజేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల కల్పన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు పురోగతి, సిబ్బంది ఖాళీలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుతకవ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది పోస్టుల భర్తీ, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పర్యవేక్షణలో ఉన్న పనుల పురోగతిపై కూలంకుషంగా చర్చించారు. ఈసందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేస్తూ, ప్రజలకు అవసరమైన మెరుగైన వైద్య సేవలందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల కల్పన అవసరమైన పరికరాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. ఖాళీ పోస్టులపై వివరాలు అందజేయాలని సూచించారు. 63ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పురోగతిలో ఉన్నాయని పనులు వేగవంతం చేయాలని సూచించారు. జాప్యం చేసే కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేసి వేగవంతం చేయాలని సూచించారు. జాప్యం చేసే కాంట్రాక్టరును నోటీసులు జారీ చేసి వేగవంతం చేయాలన్నారు. 10ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి స్థల సమస్య ఉందని కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీఓలకు నివేదికలు ఇవ్వాలని వైద్యాధికారికి సూచించారు. చిట్యాల, మహదేవపూర్ కమ్యూనిటీ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలు చేసేందుకు షెడ్ నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్, వైద్య కళశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి సురేఖ

**వరంగల్ తూర్పులో రూ. 1.35 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఎంజీఎంలో ఓపి రోగుల కోసం కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లు**

*హన్మకొండ బ్యూరో ప్రభాతవార్త,డిసెంబర్ 5*

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు రాష్ట్ర అటవీ దేవదాయ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ గురువారం ప్రభు త్వమహాత్మా గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను, జిడబ్ల్యూఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ. 1.35 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, ఎంజీఎం లో ఓపి రోగుల కోసం ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శార దబల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి ప్రారంభించారు. స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మేయర్ కలెక్టర్ల కమిషనర్, డి ఎఫ్ ఓ లతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ, వ్యాపార, విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామన్నారు. . ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లకు క్యాంటీన్లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథక కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చెన్నారావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగు తల్లి టి ఎల్ ఎఫ్ లకు మంత్రి శ్రీమతి కొండ సురేఖ, మేయర్, కలెక్టర్,



కమిషనర్ లతో కలసి ట్రోఫీ బహుకరించి వారిని సన్మానించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 42వ డివిజన్లో స్మార్ట్ సిటీ పథకం క్రింద 28 లక్షల 78 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్ ను, 27 వ



డివిజన్ లో 46 లక్షల 48 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వెంకట్రామ జంక్షన్ ను ప్రారంభించారు. అదేవిధంగా బల్దియా సాధారణ నిధులతో 19 వ డివిజన్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో వివేకనంద కాలనీలో నిర్మించే సీసీ రోడ్లు, మురుగు కాలువలను, 18 వ డివిజన్ లో ప్రతాప్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లు మురుగు కాలువలు, అబ్బనీ కుంట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు గుండెకాయలా ఉన్న ఎంజెఎం ఆసుపత్రికు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల నుండి వివిధ ఆరోగ్య సమస్యల చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంజీఎం ను సందర్శించి రోగులకు మెరుగైన సేవలు అందించుటకు మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారని తెలిపారు. ఎంజీఎం లో ఓపి రోగుల సౌకర్యార్థం నవీకరించిన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను ప్రారంభించుకోవడం వల్ల రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. ఓపి కౌంటర్ వద్దే రోగి కు సంబంధించిన చికిత్స కొరకు ఏ డాక్టర్ వద్దకు, ఏ గదికి వెళ్లాలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా తెలియజేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఓపి విభాగంలో సుమారు 3000 మంది వైద్య సేవలు పొందుతారని, రోగుల సౌకర్యార్థం నాలుగు కౌంటర్ల నుండి 10 కు పెంచామన్నారు. రోగులు గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. రిపీట్ ఓపి కోసం ఓ పి షెడ్ లో ప్రత్యేక గదిని అందుబాటులోకి తేవడంతో పాటు రోగుల సహాయకులు సేద తీర్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను దశలవారీగా మరింత అభివృద్ధి చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందింస్తామని అన్నారు. ముఖ్యంగా డయాలసిస్, హృద్యోగ, పీడియాట్రిక్ విభాగాలను ప్రభుత్వ, సి ఎస్ ఆర్, తదితర నిధుల ద్వారా మరింత బలోపేతం చేసి ఎలాంటి పేషెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తామన్నారు .ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, వస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఎంజీఎం పర్యవేక్షకులు శశి కుమార్, ఆర్ ఎంఓలు మురళి శ్రీనివాస్, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.